18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 11 జనవరి 2025 | పేజీలు 17

## వెంకటేశునికి పట్టు వస్త్రాలు సమర్పించిన పరిటాల కుటుంబం..



తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారిని దర్శించుకోవడంతో పాటు పరిటాల కుటుంబం ఇలవేల్పు దైవం యల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు., శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న అనంతరం కీ శే పరిటాల రవీంద్ర విగ్రహానికి పూలమాలవేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పరిటాల ఇలవేల్పు దైవం ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు..**

**రామగిరి మేజర్ న్యూస్:** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ సతీమణి జ్ఞాన, కుటుంబ సభ్యులతో కలసి శ్రీ



ఉత్తర రాజగోపురం ద్వారా భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారు



స్వామివారి పల్లకిని మోస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



స్వామివారి పల్లకిని మోస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

# శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తాదులు

### ఉత్తర రాజగోపురం కింద దర్శనమిచ్చిన ఖాద్రీశుడు

### శ్రీవారి పల్లకి మోసిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

### గోవింద నామస్మరణతో మార్మోగిన నృసింహాలయం

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినం సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున 3.30 నిమిషాలకు శ్రీవారు, శ్రీదేవి, భూదేవి సమేత ఉత్తర రాజగోపురం కింద భక్తులకు దర్శనమిచ్చారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించు కొని ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరణ గావించారు. అంతకు ముందు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆలయం నుండి రాజగోపురం వరకు స్వామి వారి పల్లకిని మోసారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కందికుంట యశోదాదేవి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ముక్కోటి ఏకాదశి రోజు ముక్కోటి దేవతలు వైకుంఠానికి ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశిస్తారని , ఏడాదికి ఒక సారి తెరిచే ఉత్తర రాజగోపురం ఉన్న కింద శ్రీవారిని దర్శించుకుంటే కుటుంబమంతా ఆయురారోగ్యాలతో,

04



## కుష్ఠు వ్యాధి సర్వే పరిశీలన వేగవంతం చేయాలి..

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలోని ప్రతి ఇంటిని ఏఎన్ఎం, వాలంటీర్స్ సందర్శించాలని, అందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన మరియు కుష్టు వ్యాధిగ్రస్తుల ను గుర్తించే కార్యక్రమంపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫిరోజ్ బేగం, జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టీబీ. జిల్లా అధికారి డాక్టర్ జి. తిప్పయ్య కమిటీ మెంబర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి. కుష్ఠు వ్యాధి సోకినా ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని తెలిపారు జిల్లాలో జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 14 రోజుల పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలో

మిగతా 2లో



## ఆలయాల వద్ద భద్రతను పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్

### పోలీసులకు సూచనలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని దేవాలయాల వద్ద నిర్వహిస్తున్న పోలీసు బందోబస్తు, భద్రతలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. నగరం లోని అతి పురాతనమైన చెన్నకేశవ దేవాలయం వద్ద బందోబస్తును పర్యవేక్షించి భక్తుల క్యూలైన్ లను పరిశీలించారు. స్వామివారి దర్శనం కోసం విచ్చేసిన భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా మరియు ఇబ్బంది పడకుండా బందోబస్తు పోలీసు లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దర్శ నం కోసం వచ్చి తల్లిదండ్రుల నుండీ తప్పిపో యిన మూడేళ్ల బాలుడి ఆచూకీ కనుగొని ఆ తల్లిదండ్రులకు బాలుడిని జిల్లా ఎస్పీ అప్పగించారు.



# ఎక్కడ కనిపెట్టేస్తారో?

**బోగస్ పెన్షన్ దారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బోగస్ ధ్రువీకరణ పత్రాలపై సీరియస్ గా పరిగణించడంతో బోగస్ ఏరివేతకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది ఈ విచారణ ఇప్పటికే ప్రారంభం కాగా ఈనెల 23వ తేదీ వరకు కొనసాగనుంది.**

- బోగస్ పింఛన్ దారుల్లో టెన్షన్ టెన్షన్
- దివ్యాంగ పింఛన్లపై తనిఖీ ముమ్మరం
- ఇంటింటికి వెళు_న్న వైద్య బృందం

**ధర్మవరం మేజర్ న్యూస్**

తొలి విడతగా 15 వేల రూపాయిలు తీసుకునే పెన్షన్ దారుల జాబితాపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. అధికారులు ఐదు టీములుగా ఏర్పడి సర్వే చేపడుతున్నారు. అదేవిధంగా డయాలసిస్ పెన్షన్ దారుల ను టెస్టులకు పిలిపించి కొంత మందిపై అనర్హత వేటు వేయడానికి సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సత్య సాయి జిల్లావ్యాప్తంగా 265277 పెన్షన్ దారులు ఉండగా రూ. ఒక కోటి 14 లక్షలు 29వేల రూపాయలు పంపిణీ జరుగుతుండగా అందులో 340 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు సర్టిఫికెట్లను పొందారు. ఈ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల 34 లక్షల రూపాయలు దాకా పంపిణీ చేయడం జరుగుతోంది. బోగస్ పెన్షన్ల ఏరివేత పై ఏప్రిల్ వరకు దశలవారీగా తనిఖీలు జరుగుతాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. మొత్తం మీద బోగస్ పెన్షన్ దారులు ఏరువేతపై జిల్లా యంత్రాంగం ఉక్కు పాదం మోపడంతో ఎక్కడ తమ బోగస్ బయట

03




## హెచ్చరిక బోర్డులు లేక నిత్యం ప్రమాదాలు

### డివైడర్ను ఢీకొన్న బొలెరో

**పరిగి మేజర్ న్యూస్:** కోడికొండ చెక్ పోస్ట్- శిర 544జాతీయ రహదారిపై డివైడర్ను ఢీకొట్టిన ఘటన మండల పరిధిలోని నేతల పల్లి సమీపాన జై మంగలి నది సమీప డివైడర్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది .శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం నేతల పల్లి సమీపాన జయమంగళీ నది కి వేసిన డివైడర్ను బులోరా వాహనం ఢీకొని డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి కోలారకు టమోటా లోడ్‌తో వెళ్లిన బొలెరో వాహనం కెఎ16డి8670 తిరుగు ప్రయాణంలో 544వ నెంబరు జాతీయ రహదారిలో అదుపు తప్పి డివైడర్ను ఢీకొంది ఈ ప్రమాదంలో చలికెర నియోజక వర్గం పిల్లహళ్లి గ్రామానికి చెందిన రవి(42) డ్రైవర్ వాహనం లోనే ఇరుక్కొని పోయారు. స్థానికుల సమాచారం మేరకు తెల్లవారుజామున 5: 30నిమిషాలకు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ అశోక్ ఘటనా స్థలానికి చేరుకొని ఎక్సా కవేటర్ ద్వారా రెండు గంటల పాటు

మిగతా 3లో

# ప్రభుత్వ ఆసుపత్రిలో

## పెస్ట్ కంట్రోల్ వరస్ట్ మెయింటెనెన్స్

## మామూళ్ల మత్తులో అధికారులు





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అధికారుల మామూళ్ల మత్తులో తూగుతుండడంతో పెస్ట్ కంట్రోల్ వరస్ట్ మెయింటెనెన్స్ గా తయారయింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో అనేక విభాగాలు వాటికి సంబంధించిన విద్యుత్ సరఫరా కేబుల్ మెయిన్టైనెన్స్ వంటి అనేక కార్యకలాపాలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని భూమి లోపల కొనసాగుతున్నాయి. అయితే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గైనిక్ లేబర్ వార్డు ఎస్ ఎన్ సి యు వంటి ప్రధాన విభాగాల వద్ద ఎటు చూసినా పందికొక్కుల గుంతలు, పాముల సంచారంతో అత్యంత దయనీయంగా మారింది. పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తుండడంతో సంబంధిత కాంట్రాక్టర్ కు మాత్రం లక్షలకు లక్షలు దోచిపెట్టి వారు అందించే మామూళ్ల మత్తులో వారు తూగుతున్నారు. ఆసుపత్రి పరిధిలో ఎలాంటి పరిస్థితుల్లోనూ ఎలుకలు పందికొక్కులు, పాముల సంచారం దోమల నివారణ తప్పనిసరిగా చేయాలి. వాటికి సంబంధించి కాంట్రాక్టర్ కు అందించిన నివేదికల ఆధారంగా వాటిని అత్యంత ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలి. కానీ అత్యవసర వైద్య విభాగాల వద్ద ఎటు చూసినా ఎలుకల సంచారం పాముల సంచారం గుంతలు ఇతర విషపు పురుగులు సంచరిస్తున్నాయి. వీటికి సంబంధించి ఎప్పటికప్పుడు కెమికల్ వాడడం, విషపు పురుగుల నివారణ కోసం పాయిజన్ తో కూడిన బ్రెడ్ ను వేసి వాటిని పూర్తిగా నివారించాల్సిన బాధ్యత సంబంధిత కాంట్రాక్టర్ పై ఉంది. కానీ అతను తన విధులను మరిచి కేవలం ఉన్నతాధికారులకు మామూలను అందించి ఎలాంటి కెమికల్ పాయిజన్ తో కూడిన బ్రెడ్ లను వేయకుండా కాలాన్ని యదేచ్చగా గడిపేస్తున్నాడు. దీంతో అతనికి ప్రతినెల లక్షలకు లక్షలు బిల్లులు చేసి వారు అతనికి కానుకగా అందిస్తున్నారు. వీటిపై వరుస కథనాలు ప్రచురించిన అధికారులు మామూళ్ల మత్తులో తగుతున్న నేపథ్యంలోనే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దోమల నివారణకు మున్సిపాలిటీకి చెందిన ఫాగింగ్ మిషన్ వాటిపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతిరోజు ఉదయం కెమికల్ తో కూడిన స్ప్రేయింగ్ ఆయా వార్డులలో తప్పనిసరిగా చేయాలి. స్ప్రేయింగ్ లో వేసే కెమికల్ లేకుండా కేవలం నీరు వేసి స్ప్రేయింగ్ చేస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఆసుపత్రి ఉన్నతాధికారులు తప్పనిసరిగా ఆయా వార్డులలో స్ప్రేయింగ్ చేశారా లేదా అని పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిది. ఆసుపత్రికి ఉన్నతాధికారులు 10 తరువాత వస్తారు ఒంటిగంటకు వెళ్ళిపోతారు. వారు పరిశీలించిన దాఖలాలే ఉండవు. ఏ ఆసుపత్రికి ఎవరికి వారు యమునా తీరుగా ప్రవర్తిస్తుండడంతో వారి పరిస్థితి పూర్తిగా దిగజారి వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్లు అందిస్తున్న మామూళ్లతో వారి కాలాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసుకొని యదేచ్ఛగా తిరిగేస్తున్నారు. జిల్లాకు చెందిన ఉన్నతాధికారుల సైతం వీటిపై చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నిర్వహణ దౌర్భాగ్యంగా కొనసాగుతోందని ఇక్కడి రోగులు తీవ్రమైన ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఎక్కడ కనిపెట్టేస్తారో?

▸▸ మొదటి పేజీ తరువాయి

పడుతుందో అన్న ఆందోళన లబ్ధిదారులు మొదలైంది.

**అనర్హుల్లో టెన్షన్... టెన్షన్...**

బోగస్ పెన్షన్ దారులు ఏరివేత పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వైసిపి ప్రభుత్వం హయాంలో భారీగా బోగస్ పెన్షన్లు మంజూరయ్యాయి అన్న ఆరోపణలపై ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపడుతోంది. ఈనెల ఆరవ తేదీ నుంచి ప్రారంభమైన బోగస్ ఏరివేతలు ఈనెల 23 వరకు కొనసాగుతాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఐదు ప్రత్యేక టీములు ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రధానంగా రూ. 15 వేల రూపాయల పెన్షన్ తీసుకుంటున్న వారిపై ప్రత్యేక పోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పక్షవాతంతో ఉన్నవారు అదేవిధంగా నరాల బలహీనత ఉన్నవారు సత్య సాయి జిల్లాలో 2000 మందికి పైగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాల్లో పట్టణాల్లో పెన్షన్ తీసుకుంటూ ఉన్న వారిని గుర్తించి అనరులుగా ఉంటే వారి జాబితా నుంచి తొలగించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మంచానికి పరిమితమై పక్షవాతం లో ఉన్నవారికి 15వేల రూపాయలను కోటను ప్రభుత్వం మంజూరు చేస్తోంది. కాగా జిల్లాలోని కొంతమంది బోగస్ సర్టిఫికెట్లు తెచ్చుకొని ప్రభుత్వం నుంచి ప్రతినెల లబ్ది పొందుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఈపాటికి డయాలసిస్ రోగుల పెన్షన్లపై కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు పెన్షన్ తీసుకుంటున్న రోగుల జాబితా ప్రకారం సంబంధిత అధికారులు నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. మెడికల్, సి కే డి యు పేషంట్ల లో ఎక్కువ మంది బోగస్ సర్టిఫికెట్ ఉన్నట్లు ఇప్పటికే అధికారులు నిర్ధారించినట్లు తెలుస్తోంది. ఉన్న ఈ సర్టిఫికెట్లు దాదాపు సగభాగం వరకు బోగస్ గా ఉన్నట్లు అధికారుల ప్రాథమిక అంచనా వేసినట్లు సమాచారం.

**ప్రతినెల 114 కోట్లకు పైగా జిల్లాకు మంజూరు..**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ కింద 265277 మంది వివిధ స్కీముల కింద పెన్షన్ మంజూరవుతోంది. ఒక కోటి 14 లక్షల 29 వేల రూపాయలు ప్రతినెల సత్య జిల్లాకు ప్రభుత్వం పెన్షన్ల కోసం మంజూరు చేస్తోంది. తీగ లాగితే దొంగ కదిలిన సామెతగా ముందుగా కిడ్నీ వ్యాధిగ్రస్తుల పెన్షన్దారులపై అనర్హత వేటు వేస్తుండగా తర్వాత వేల రూపాయలు పెన్షన్ తీసుకుని వారిపై దృష్టి సారించింది. మొత్తం మీద బోగస్ పెన్షన్ల ఏరివే పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించడంతో ఎక్కువ శాతం మంది అనార్ వద్దకు గురయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నారు. దీంతో తమ బోగస్ సర్టిఫికెట్ను ఎక్కడ కనిపెట్టేస్తారు తమకు పింఛన్ అందుతుందో లేదో అన్న ఆందోళనలో బోగస్ లబ్ధిదారులలో నెలకొంది.

## నియోజకవర్గంలో చెట్లను నరికే సంస్కృతి వీడాలి

### వెంకట శివుడు యాదవ్,ఆలం నరసానాయుడు



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శింగ నమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం కొండు గారికుంట గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్ నాయుడు తోటలో 1000 కి పైగా అరటి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేశారు. విషయం తెలుసుకున్న టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు నరికిన అరటి చెట్లను అరటి తోటను పరిశీలిం చారు.రైతు ఆరుగాళం కన్న బిడ్డల్లా పెంచుకున్న అరటి చెట్లను నరికి వేయడం చాలా దుర్మార్గపు చర్య అని వారు అభివర్ణించారు. ఇలాంటి ఘాతు కానికి పాల్పడిన వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలని కోరారు.అసలు నియోజకవర్గంలో అరటి తోటలను,చీనీ తోటలతో పాటు పచ్చటి పైర్లను నరికి వేయడంతో పాటు నష్టపరుస్తున్న వారిని అసలు ఉపేక్షించవద్దని పోలీస్ శాఖను వారు అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలరంగయ్య, శ్రీరామ్ రెడ్డి,శివశంకర రెడ్డి,బాబు,ఐటీడీపి విజయ్,చంద్ర, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



## మినీ గోకులాలు ప్రారంభించిన కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల వ్యాప్తంగా (జనవరి 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు) మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న "పల్లెపండుగ - పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా, ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు మండలం, ఉపాధి హామీ పథకంలో ఒక్కో యూనిట్ విలువ 2లక్షల 30వేల రూపాయలతో మంజూరైన గోకులం షెడ్స్ ను చోళసముద్రము, జయపురం జల్లిపల్లి, ఉదిరిపికొండ, మరుట్ల గ్రామ పంచాయతీ/గ్రామాలలో పశువులు మరియు గొర్రెల షెడ్లు ను శుక్రవారం కూడేరు ఎంపీడీవో కుల్లయ్య స్వామి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమము నకు ఎంపిడిఓ కుళ్లాయి స్వామి, ఏపీఓ తులసి ప్రసాద్, జెఈ రవి కుమార్, సాంకేతిక/సహాయకులు లక్ష్మి నారాయణ, వేణుగోపాల్, సుగుణ జనార్ధన, క్షేత్ర సహాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.

## ఘనంగా మడవలి మంచయ్య విగ్రహ ప్రతిష్టాపన



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని పులకుర్తి గ్రామంలో రజకు సోదరులు ఆధ్వర్యంలో మడవలి మంచయ్య విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రజకులు మరి స్వామి, కల్లన్న, చిదానంద, హనుమంత రాజు, మహేష్, గాదిలింగ తదితరులు పాల్గొన్నారు.

## నక్కలపల్లి శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో పోతన భాగవత సప్తాహ కార్యక్రమాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించబడుతున్న శ్రీ పోతన భాగవత సప్తాహ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు అయిన శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన అజామిళోపాఖ్యానంను ఎస్ఎల్ఎన్ఎస్ ఈఎం స్కూల్, నార్పల/బుక్కరాయ సముద్రం నుండి 30మంది విద్యార్థులు చదవడం జరిగింది. అశ్వత్థామ పరీక్షన్మహారాజ ఘట్టంను శ్రీ విద్యానికేతన్, కణేకల్ క్రాస్ నుండి 45మంది విద్యార్థులు ఆలపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ధృవోపాఖ్యానమ్ను చదివారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థుల కు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ పద్యాలను విద్యార్థులందరూ ఎల్లప్పుడూ చదివేందుకు వీలుగా ఉండేందుకు పాఠశాలలకు పోతన భాగవత పుస్తకాలను బాహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డులు లేక నిత్యం ప్రమాదాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

శ్రమించి డ్రైవర్ను బయటకు తీశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో దావణగెరె సిటీ హాస్పిటల్ తరలించామని బంధువులు తెలిపారు. జాతీయ రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా తయారైంది. ప్రధానంగా కూడళ్ల వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయి. ప్రధాన కూడళ్లు ప్రమాదాలకు నిలయంగా తయారవుతున్నాయి. ప్రమాదం జరిగిన చోట మూడు సార్లు తరచు ప్రమాదాలు జరిగాయని ఒకరు మరణించారని స్థానికులు తెలిపారు.

**రాత్రి వేళల్లో కనిపించడం లేదు**

రాత్రి వేళల్లో వాహనాలు నడిపించేప్పుడు జాతీయ రహదారిపై డివైడర్లు కనిపించడం లేదు. దాంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై అధికారులు చర్యలు తీసుకుంటే వాహనదారుల ప్రాణాలను కాపాడిన వారవుతారు-ట్రాక్టర్స్ అండ్ టింబర్స్ మర్చంట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కాపు సెట్ల సంజీవరాయప్ప.

## 2025 ఆపస్ స్టిక్కర్ క్యాలెండరు ఆవిష్కరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జయం డెంటల్ హాస్పిటల్ సౌజన్యంతో 2025 ఆపస్ స్టికర్ క్యాలెండర్ రూపొందించడం జరిగినది. స్టిక్కర్ క్యాలెండరు ఆవిష్కరణ జయం డెంటల్ క్లినిక్ ఎండి డాక్టర్ జయం భరత్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. డాక్టర్ మాట్లాడుతూ జయం డెంటల్ క్లినిక్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ కార్డు కింద మెరుగైన నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని అందరూ ఉపయోగించుకోవాలని కోరడం జరిగినది. క్యాలెండర్ కు సహకరించిన డాక్టర్ కి జిల్లా శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శి ఆదిశేషు రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు పోతులయ్య, రమేష్,చిక్కేరప్ప ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్మోగిన గోవింద నామస్మరణం

**-ఉత్తరద్వార దర్శనం - బారులు తీరిన జనం**

**- ముక్కోటి ఏకాదశితో కిటకిటలాడిన ఆలయాలు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. రాక్షసుల బాధలు పడలేక ముక్కోటి దేవతలు ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి మహావిష్ణువును ప్రార్థించి బాధలను నివారించుకున్న ముక్కోటి ఏకాదశి నాడు ఉత్తరవైపున వుండే ద్వారం ద్వారా దేవదేవుడిని దర్శించుకుంటే పాపాలు పరిహారం అవుతాయని భక్తులు నమ్మకం. వైకుంఠ ఏకాదశి రోజు ఉపవాస దీక్షలు చేపట్టి, శుక్రవారం ఉదయం నుండే పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులుతీరారు. అలంకార ప్రియుడైన మహావిష్ణువు, శ్రీదేవి, భూదేవి సహితంగా ఉత్తరాయాణ ప్రారంభంలో ఉత్తర ద్వారం వద్దకు రాగా, ముక్కోటి దేవతలు సేవించారని పురాణాలు చెబుతున్నాయి. ఏకాదశి రోజు శ్రీమన్నారాయణున్ని నియమనిష్టలతో అర్చిస్తే పుణ్యఫలం దక్కుతుందని విష్ణుపురాణం చెబుతోంది. దీంతో భక్తులు విష్ణు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ఆదివారం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి లక్షతులసీఅర్చన, ప్రత్యేక పూజలు, మహామంగళహారతి నిర్వహించారు. ఏకాదశి దివ్యదర్శనం చేసుకోవడానికి భక్తులు కిలోమీటర్మేర బారులుతీరి ఉత్తరద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని పట్టణంలోని షిరిడిసాయిబాబా ఆలయం, దశభుజ గణపతి ఆలయం, లక్ష్మీనారాయణస్వామి ఆలయం, చంద్రమౌళేశ్వర స్వామి ఆలయం, ఆంజినేయస్వామి ఆలయం, శనీశ్వరాలయాల్లో ఆయా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఎలాంటి తోపులాటలు జరుగకుండా అర్బన్ సీఐ జయానాయక్ ఆధ్వర్యంలో పోలీసులు అడుగడుగునా గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ఎఫ్.కె తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ప్రారంభం...

**భారీ సెట్టింగ్లతో ఆహ్లాదకర వాతావరణంలో ఏర్పాటు..**



**అనంతపురం విద్య/ అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం, పరిసర ప్రాంత ప్రజల కు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో అనంత నగరంలో ఎఫ్.కె తాజ్ మహల్ ఎగ్జిబిషన్ మొట్టమొదటి సారిగా కనీవినీ ఎరుగని రీతిలో భారీ సెట్టింగ్ లతో ఏర్పాటు చేయడం జరిగిందని ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫకృద్దీన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం రుద్రంపేట బైపాస్ వద్ద రుత్విక్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎఫ్ కె ఎగ్జిబిషన్ ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఫకృద్దీన్ మాట్లాడుతూ అనంతలో మునుపెన్నడూ లేనివిధంగా ఢిల్లీ ఎర్రకోట ముఖద్వారంతో సినిమా తరహాలో తాజ్ మహల్ సెట్టింగ్ తో ఎఫ్.కె తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాజ్ మహల్ అధునాతన హంగులతో అందరికి వినోదాన్ని ఆహ్లాదాన్ని అందించే అమ్యూజ్ మెంట్, మహిళల కోసం ప్రత్యేకంగా వివిధ రాష్ట్రాల నుండి గృహోపకరణ వస్తువులు, కళానైపుణ్యం గల బెడ్ షీట్స్, హ్యాండి క్రాఫ్ట్స్, జ్యువెల్లరీ ఐటమ్స్, లేటెస్ట్ హ్యాండ్ బ్యాగ్స్,రెడీ మేడ్స్ సరసమైన ధరలకు లభిస్తాయాని, ఢిల్లీ మసాలా అప్పడం, సిమ్లా బజ్జి, గోబీ మంచూరియ, పావ్ బాజీ, ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్ తదితర రుచికరమైన తినుబండారాలు అందుబాటులో ఉంటాయన్నారు. సాయం సంధ్య వేళ ఆహ్లాదకరమైన వాతావరణంలో మనసును రంజింపచేసి వినోదన్ని అందించేందుకు తాజ్ మహల్ ఎగ్జిబిషన్ లో ఇంకా కొలంబస్, జైంట్ వీల్, క్రాస్ వీల్, రోలార్ కోస్టర్ వంటి అనేక రకాల ఎమ్యూజ్ మెంట్ ఉంటుందన్నారు. ఈ అవకాశన్ని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకొని వినోదంభరితమైన ఆహ్లాదాన్ని పొందాలని కోరారు. నగరంలోని రుద్రం పేట బైపాస్ రోడ్డు, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్కన, సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర ఈ నెల 10 వ తేదీ నుండి ప్రతి రోజు సాయంత్రం ఐదు గంటల కు ఎగ్జి బిషన్ ప్రారంభమై రాత్రి పది గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు ఫకృద్దీన్ తెలియజేశారు. కార్యక్రమంలో అంకిత్, నిఖిల్, రెహమాన్,చంద్ర శేఖర్ రెడ్డి సందర్శకులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వార దర్శనం సర్వపాపహరణం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వైకుంఠ ద్వార దక్షణానికి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి దర్శనార్థం భక్తులకు దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. శుక్రవారం వేకువ జామునే నిత్య కైంకర్యాల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి ఉత్తర ద్వారం వద్ద కొలువు తీర్చారు. నరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తజనం పోటెత్తారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం భక్తులు స్వామివారి మూలమూర్తిని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకొని స్వామి ఆశీర్వచనం అందుకున్నారు. తదుపరి దిగువన వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని భక్తులు అమ్మవారి ఆశీర్వచనం స్వీకరించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా నరసింహ స్వామి ఉత్తర ద్వార దర్శనార్థం జిల్లా స్పెషల్ కోర్టు జడ్జి కె. శివశంకర్ సతీ సమేతంగా ఆలయానికి చేరుకున్నారు. దేవాలయ కార్యనిర్మాణ అధికారి సాకే రమేష్ బాబు వారిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, మయూరం బాలాజీ చార్యులు జడ్జి దంపతుల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర భక్తులు పాల్గొన్నారు.

**ముక్కోటి ఏకాదశి విశిష్టత :** సూర్యుడు ఉత్తరాయానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు. సూర్యుడు ధనుష్య రాశిలో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే సమయం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని, వైష్ణవ ఆలయాల్లో గల ఉత్తర ద్వారం ద్వార భక్తులు భగవంతుని దర్శించుకుంటారు. ఈరోజు మహావిష్ణువు గరుడ వాహనాదరుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తారని పురాణాలు చెబుతున్నాయి. ముక్కోటి ఏకాదశి రోజు స్వామిని దర్శించుకుని ఉపవాసం ఆచరిస్తే స్వర్గం ప్రాప్తిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తాదులు

▸▸ మొదటి పేజీ తరువాయి

సుఖసంతోషాలతో ఉంటారని, శ్రీవారి ఆశీస్సులు తమపై ఉంటాయన్న భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు ఏకాదశి నాడు ఉపవాసం ఉండి ద్వాదశి నాడు అన్నదానం చేస్తే పుణ్యఫలం అని ఆలయ అర్చకులు తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా కదిరి ప్రాంతంతో పాటు వివిధ జిల్లాలు, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున 3:00 నుండి సాయంత్రం వరకు భక్తులు స్వామివారి దర్శనానికి పోటెత్తారు.

తిరుమడ వీధులన్నీ తరలివచ్చిన భక్తులతో నిండిపోయాయి. శ్రీవారి తూర్పు రాజగోపాలం ముందు క్యూలైన్లు ఏర్పాటు చేసి దర్శనం సులువుగా అయ్యేలా ఆలయ అధికారులు చర్ల తీసుకోవడం జరిగింది. ఆలయం లో భక్తులు గోవింద నామ స్మరణ చేస్తూ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. భక్తుల రద్దని దృష్టిలో ఉంచుకొని కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి, పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి ల ఆధ్వర్యంలో పలువురు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. హిందూపురం నుంచి వచ్చే వాహనాలను స్వామి వారి కోనేరు అవతలి భాగంలో నిలిపివేయడం జరిగింది. అలాగే పట్టణంలోని వేమారెడ్డి కూడలి వద్ద రోడ్డుపై భారీకేడ్లు



ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి ఆశీర్వదిస్తున్న ఆలయ అర్చకులు



ఆలయంలో ఏర్పాటు చేసిన క్యూలైన్లో మహిళా భక్తులు

ఏర్పాటు చేసి వాహనాలను అనుమతించకుండా కేవలం భక్తులు మాత్రమే అనుమతి ఇవ్వడంతో ట్రాఫిక్ సమస్య పూర్తిగా లేకుండా పోయింది. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా దర్శించుకోవడం జరిగింది. తరలివచ్చిన భక్తుల దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు ఉచిత దర్శనం ప్రత్యేక దర్శనం పేరిట భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం ఆలయ అర్చకులు స్వామివారిని ఉత్తర రాజగోపాల్ నుండి తిరుమల వీధులు లగుండా ఆలయం లోకి తీసుకు వచ్చారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఏవీ నరసింహాచార్యులు, ఏవి పార్థసారథి ఆచార్యులు, ఆలయ అధికారులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పాతూరు చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న అహుడా చైర్మన్ మాతృమూర్తి టి సి నీరజ

**అన్న సమర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసాద వితరణ...**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం పాతూరు లోని సుప్రసిద్ధ శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం లో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా అహుడ చైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ మాతృమూర్తి నీరజ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వాములను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



అనంతరం దేవాలయం సమీపంలో జనసేన పార్టీ నాయకులు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న సమర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు ప్రసాద వితరణ గావించారు.

# తిరుపతిలో తొక్కిసలాటకు ప్రభుత్వ వైఫల్యమే కారణం

**వైసీపీ బీసీ సెల్ రీజినల్ కో ఆర్డినేటర్ రమేష్ గౌడ్**



**అనంతపురం విద్య/ అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** టీటీడీ పాలకమండలిలో అంతర్గత కలహాల తో తిరుపతి పవిత్రతను మంట కలిపారని జిల్లా వైసీపీ టాస్క్ ఫోర్స్ సభ్యులు, వైసీపీ బీసీ సెల్ రీజినల్ కో ఆర్డినేటర్ రమేష్ గౌడ్ విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతిలో ముక్కోటి ఏకాదశి టికెట్ల కోసం 6 మంది ప్రాణాలు కోల్పోవడం దురదుష్టకరమన్నారు.టీటీడీ చైర్మన్ ,ఈఓ మధ్య,ఈఓ డిప్యూటీ ఈఓ మధ్య విభేదాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షలోనే స్పష్టం అయ్యిందన్నారు.ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై సమన్వయం లోపం వల్ల సరిగా సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించలేదని సీఎం సమక్షంలో నే బయట పడిందని, టీటీడీ చైర్మన్ ,ఈఓ మధ్య విబేధాలు గతంలోనే చంద్ర బాబు నాయుడు దృష్టికి వెళ్లినపుడే ఈఓ ను బదిలీ చేసి ఉంటే సమన్వయం లోపం తలెత్తే అవకాశం ఉండేది కాదన్నారు.సీఎం చంద్ర బాబు నాయుడు ఉదాసీన వైఖరితో 6 మంది భక్తుల ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. ప్రభుత్వం, టీటీడీ నిర్లక్ష్యంతో తొక్కిసలాట జరిగి భక్తుల ప్రాణాలు కోల్పోతే కింది స్థాయిలో అధికారులపై చర్యలు తీసుకోవడం కాదని ప్రజల ప్రాణాలు అంటే చిన్న చూపా అని నిర్ణయాలు తీసుకునే అధికారులపై చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ ను తొలగించి ,టీటీడీ ఈఓ,డిప్యూటీ ఈఓలపై చర్యలు తీసుకోవాలన్నారు..డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్వయంగా తప్పు జరిగింది క్షమించండి అని చెప్పి ప్రభుత్వ వైఫల్యాలను ఒప్పుకున్నారని జరిగిన తప్పుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.సనాతన ధర్మాన్ని కాపాడి హైందన వాదులు నేడు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు.కుప్పంలో చంద్రబాబు భద్రత కోసం భక్తుల భద్రత గాలికి వదిలేశారని ఆరోపించారు.పురందేశ్వరి ఎక్కడ ఉన్నారని,భక్తుల ప్రాణాలు పోయినా స్పందించరా అని ప్రశ్నించారు. అదే విధంగా బాధితులను పరామర్శించకుండా లారీలు అడ్డుపెట్టి జగన్ మోహన్ రెడ్డి పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు.ఇప్పటికైనా బాధితులకు న్యాయం చేయాలని, బాద్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బెస్త వెంకటేష్, లబ్బే రాఘవ, బోనాల రఫీ, బాలాజీ, ఇద్దు, హిమ కిరణ్, వంశీ, గణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రముఖ గాయకుడు జేసుదాస్ జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ప్రముఖ సంగీత గాయకులు జేసుదాస్ 84వ జన్మదిన సందర్భంగా స్థానిక కేవీల్ రోడ్ లో ఉన్న అర్ వి మెలోడీస్ సుబ్బరాజు ఆధ్వర్యంలో కార్యాలయం నందు సంగీత గాయకులు కేక్ కట్ చేసి జేసుదాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలపించిన పాటలను పాడి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఆయన ఎన్నో డివోషనల్, భక్తి పాటలు, దేశభక్తి గీతాలు, విప్లవ గీతాలు పాడి తెలుగు ప్రజలను ఎంతో ఆనంద పరవశంలో ముంచిన ప్రఖ్యాత గాయకులు జేసుదాసు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు అంజప్ప, ప్రధాన కార్యదర్శి చలపతి, కోర్టు నాగభూషణం, సింగర్స్ వసంత లక్ష్మి, శారద, తేజ అశ్విని, రామకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండలం పరిధిలోని సి వెంకటాపురంలో పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు షేక్ ముస్తఫా 15 సంవత్సరాలు సేవలు అందించిన షేక్ ముస్తఫా ఉపాధ్యాయునికి లక్ష మందిలో అరుదుగా వచ్చే కార్సినోమా క్లియర్ సెల్ క్యాన్సర్ ముక్కుకు సోకడంతో రోజుకు వేల రూపాయలు ఖర్చవుతుంది ఇప్పటికే దాదాపు 20 లక్షల పైగా ఖర్చు అయిందని తెలిపారు అతని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఓబులాపురం గ్రామం సి వెంకటాపురం గ్రామస్తులు లేపాక్షి మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల గ్రేటు ఉపాధ్యాయులు ఎమ్మార్పీ సిబ్బంది ఎంఈఓ1 నాగరాజు నాయక్ ఎంఈఓ 2 కుళ్లాయప్ప 2 లక్షల రూపాయలు విరాళాలు సేకరించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అతని ఆరోగ్యం బాగుండాలని కోరుకున్నారు. ఐక్యమిత్యంతో ఒకరికొకరు తోడు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి పంకజ్ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలోని నాసిన్ (న్యాషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కొటిక్స్) శిక్షణ కేంద్రంలో 74వ బ్యాచ్ ఐఆర్ఎస్ ఉద్యోగుల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శుక్రవారం విచ్చేసిన గౌరవ కేంద్ర ఆర్థిక శాఖ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరిని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

కదిరి, మేజర్ న్యూస్: కదిరి సిడిపిఓ కార్యాలయం పరిధి లోని ఖాళీగా ఉన్న మినీ అంగన్వాడీ, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ రాధిక తెలిపారు. సిడిపిఓ మాట్లాడుతూ నంబులపూలకుంట మండలం ధనియాని చెరువు లో మినీ కార్యకర్త హెచ్ డబ్ల్యు, - (ఎస్సీ), ఖాళీగా ఉన్న అంగన్వాడీ హెల్పర్ పోస్టులు కదిరి పట్టణంలోని జామియా మసీదు (ఎస్సీ), కదిరి రూరల్ మండలంలోని మాచిరెడ్డిపల్లి (ఓసి), మల్లయ్య గారి పల్లి (ఓసి), తలుపుల మండలం కొవ్వూరు వాండ్లపల్లి (బిసి- బి), నంబులపూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను (బిసి-బి) లకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునే వారు పదవ తరగతి పాస్ అయి ఉండాలని, 2024 జూలై 1 నాటికి 21 నుండి 30 సంవత్సరాల వయసు కలిగిన వారు, వివాహితులై ఉండాలని తెలిపారు. ఈనెల 10వ నుంచి 25వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల అభ్యర్థులు గ్రామ వార్డు సచివాల యంలో ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### గోవింద నామస్మరణతో మారుమోగిన

# శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయం

**– తల్లి ఉమారెడ్డి తో కలిసి స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే**





**తాడిపత్రి మేజర్ న్యూస్:** ముక్కోటి ఏకాదశి ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయం శుక్రవారం గోవింద నామస్మరణతో శుక్రవారం మార్మోగింది.ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం వివిధ రకాల పూలతో, ఎల్ఈడి విద్యుత్ దీపాలంకరణలో భక్తులను ఆకర్షించింది.వైకుంఠ ఏకాదశి పురస్కరిం చుకొని ఆలయ ప్రధాన అర్చకులు మురళి అయ్యంగార్ శ్రీ చింతల వెంకటరమణ స్వామికి, ఆనందవల్లి అమ్మవార్లకు తెల్లవారుజామున అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.వివిధ పూల అలంకరణలో స్వామిని భక్తులకు దర్శనం కల్పించారు.ఉత్తర ద్వారంలో స్వామి దర్శించుకోవడానికి భక్తులు తెల్లవారుజామున నుంచి భక్తిశ్రద్ధలతో గోవిందా... నారాయణ అంటూ బారులు తీరారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దర్శనం సజావుగా కల్పించ దానికి ఏర్పాట్లు చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా డీఎస్పీ రామకృష్ణుడు ఆధ్వర్యంలో సిఐలు శివగంగాధర్ రెడ్డి, సాయి ప్రసాద్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**తల్లి ఉమా రెడ్డి తో కలిసి స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత రెడ్డి తల్లి ఉమారెడ్డి తో కలిసి శ్రీ చింతల వెంకటరమణ స్వామి, ఆనందవల్లి అమ్మవార్లను దర్శించుకున్నారు. అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి వేదమంత్రోచ్ఛరణతో వారిని ఆశీర్వదించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## యస్.వి. కళాశాలలో విశ్వహిందీ దివస్ వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని జీసస్ నగర్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర (ఎస్ వి)గ్రీ కళాశాలలో విశ్వహిందీ దివస్ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కళాశాల చైర్మన్ డాక్టర్ సి. సోమశేఖర్ రెడ్డి హిందీ ఎంతో ప్రాముఖ్యం కలిగిన భాష అని అభివర్ణించారు. వైస్ చైర్మన్ సి చక్రధర్ రెడ్డి ప్రతి ఒక్కరు హిందీ నేర్చుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యన్ ఎ వి ప్రసాద్ మాట్లాడుతూ హిందీ దేశ భాషగా అందరు స్వీకరించాలని కోరారు. హిందీ విభాగ అధ్యక్షులు డాక్టర్ టీ శ్రీనివాసులు ప్రపంచమంతా హిందీ అవసరాన్ని గుర్తించి నేర్చుకోవాల్సిందిగా కోరారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనాథ్ హిందీ భారతదేశ అధికార భాషగా ఉంది దాన్ని సమాజంలో ప్రతి ఒక్కరు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యక్షులు డాక్టర్ ఇ. మురళీధర్, సాంస్కృత విభాగం అధ్యక్షులు డాక్టర్ ఎ. ఆదెప్ప మాట్లాడారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు ఆలపించారు. వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన , బోధ నేత్ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు.

## పాడి పరిశ్రమకు పెద్దపీట

**– ఆలం వెంకట నరసానాయుడు**



నార్పల, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పాడి, పరిశ్రమకు పెద్దపీట వేస్తోందని టిడిపి సీనియర్ నాయకులు ఆలం వెంకట నరసానాయుడు తెలియజేశారు. మండలం బొందలవాడ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల షెడ్డును వైస్ సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతాంగానికి పెద్దపీట వేయడం సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, వెటర్నరీ అసిస్టెంట్ గంగాధర్, రైతు వెంకటరమణ పాల్గొన్నారు.

## పెట్రోల్ రాయితీ కోసం మోటార్ సైకిల్ కలిగిన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో శారీరక దివ్యాంగులు ఏదైనా సొంత వ్యాపారం, లేదా గుర్తింపు కలిగిన ప్రైవేట్ సమస్యల్లో పని చేస్తూ మూడు చక్రాల మోటారు వాహనాలు కలిగిన వారికి పెట్రోల్ రాయితీ కోసం దరఖాస్తు జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ డిడి బి వినోద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు పెట్రోల్ రాయితీ కోసం సదరం సర్టిఫికేట్, పెట్రోల్ బిల్లు, బ్యాంకు బుక్కు మొదటి పేజీ, ఆధార్ కార్డు, మూడు పాస్ ఫోటోలు , మూడు చక్రాల వాహనం ఆర్సి, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలతో పాటు, వ్యాపారం, గుర్తింపు సంస్థలో పనిచేస్తున్న ధ్రువీకరణ పత్రం జత చేసి ఈనెల 21 లోపల జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. పెట్రోల్ రాయితీ సొమ్ము మంజూరు చేయబడును అని, మరిన్ని వివరాల కోసం ఫోన్. 08554బి 232380కు సంప్రదించాలని తెలిపారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

**– గోవిందా అన్న నామస్మరణతో కిక్కిరిసిన ఆలయాలు**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పండుగ పురస్కరించుకుని భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు ఈ సందర్భంగా పట్టణంలో మెయిన్ బజార్ లోని శ్రీ పేట వెంకటరమణ స్వామి సన్నిధిలో ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార స్వామివారి విశ్వరూప దర్శనం శ్రీనివాసుని వైభవ శ్రీ రంగనాయకి, లక్ష్మి సమేత రంగనాథ స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వెంకటరమణ స్వామి వైభవానికి నిదర్శనం వైకుంఠ ఏకాదశికి మరో పేరు ముక్కోటి ఏకాదశి ఈ ఏడాది పుష్య మాసంలో భూలోక వైకుంఠోత్సవం తలపిస్తున్న శ్రీవారి క్షేత్రాలు గోవిందా నామస్మరణతో భక్తులతో కిక్కిరి సాయి పేట వెంకటరమణ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం నాలుగు గంటల నుంచి వైకుంఠ ద్వార ప్రవేశం ప్రారంభమైంది. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకరణ చేశారు. ఆలయ కమిటీ వారు భక్తాదులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. హిందూపురం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఉత్తర ద్వార ప్రవేశం చేసి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ ఈవో, కమిటీ వారు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# రైతులకు భూ నష్టపరిహారం అందిస్తాం

**- పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రైల్వే లైన్ కోసం ఇప్పటికే సంబంధిత రైతులకు సంబంధించిన భూములను సేకరించామని తప్పనిసరిగా భూములు తీసుకున్న రైతులకు ప్రభుత్వం ద్వారా భునష్ట పరిహారం అందిస్తామని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గోరంట్ల మండలంలోని వడిగేపల్లి గ్రామ సచివాలయం నందు రెవెన్యూ డివిజనల్ అధికారి సువర్ణ అధ్యక్షతన గోరంట్ల మండలం వడిగేపల్లి గ్రామ నందు రైల్వే కి సంబంధించి భూసేకరణలో బాగంగా భూములు పోతున్న రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మారుతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి, వీఆర్వో అనిల్ కుమార్, చంద్రకళ, సర్వేయర్ తాతయ్య, స్థానిక సర్పంచ్ నరసింహమూర్తితో



పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దైవ దర్శనానికి వెళ్ళి శవాలుగా ఇళ్ళకు భక్తులు

**ప్రభుత్వ వైఫల్యమేనని ఆగ్రహం వ్యక్తం చేసిన మాజి మంత్రి ఉషశ్రీ**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శించుకోవడానికి వెళ్లిన భక్తులు తొక్కిసలాటలో చనిపోవడం బాధాకరమని వారి కుటుంబాలకు సానుభూతిని తెలుపుకుంటూ ఇది ప్రభుత్వ వైఫల్యమైన అని మాజీ మంత్రి ఉషశ్రీ పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి నీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా దర్శించుకుని ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ తిరుమల ఘటన చాలా బాధాకరం ఎందుకు భద్రతా వైపల్యమే కారణం, హెూం మంత్రి అనిత పుర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. సనాతన ధర్మం అనే పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్లక్ష్యం వల్లే తిరుమలలో భక్తుల ప్రాణాలు పోయాయని, సనాతన ధర్మం కోసం బిజేపి మాట్లాడాలని, మరణించిన కుటుంబాలకు న్యాయం చేయాలని, తిరుమలలో మరణించిన ఒక్కొక్క భక్తుడికి కోటి రూపాయల నష్టపరిహరం అందించాలని డిమాండ్ చేశారు. ఈ




సందర్భంగా సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, జడ్పిటిసి బీసీ అశోక కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, టౌన్ ఉపాధ్యక్షులు మంజునాథ్, సూర్య ప్రకాష్ రెడ్డి, బాబు, మూర్తి, రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**ఎంఎండిఏ ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ దాదా పీర్ వితరణ**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇమామ్ ఆదేశాలతో చలికాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ దాదా పీర్ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం మైలేపల్లి గ్రామంలో ఉన్న కరుణ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రోషన్ జమీర్ హాజరు కావడం జరిగింది. కరుణ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు మానవసేవే మాధవసేవ అనే నినాదంతో శుక్రవారం వృద్ధులకు దుప్పట్లు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ వివిధ సామాజిక కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు అండగా నిలుస్తు ముస్లిం మైనారిటీ డెవలప్మెంట్ అసోసియేషన్ నాయకులు వృద్ధులకు దుప్పట్లు అందజేయడంపై వృద్ధాశ్రమ నిర్వాహకులు, స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ నాయకులు కలీం, ఇనాయతుల్లా, జాఫర్, ముహమ్మద్ గౌస్, షబ్బీర్, మస్తాన్ వలి నబిరసూర్, ముంతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుకళ్యాణం

**- ఆలయ అభివృద్ధి కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీనివాస నగర్ లో ఈనెల ఏడవ తేదీ నుండి 11వ తేదీ వరకు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు స్వామివారికి (మూలవిరాట్ విగ్రహానికి) పంచామృతాభిషేకము అర్చన వైకుంఠ ద్వార పూజ, ద్వార ప్రవేశము పలు కార్యక్రమాల్ని ఘనంగా అర్చకులు మోహనస్వామి, రాజేష్ ఆచార్యులు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారి ఉత్సవ మూర్తులకు తీరు కల్యాణ మహెూత్సవ వేడుకలను భక్తాదులు నడమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, చెన్నం శెట్టి రమేష్ కుమార్ తో పాటు శ్రీవారి సేవకులు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి
# దేవస్థానములో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**-ఆలయ కమిటీ అధ్యక్షురాలు, సంకారపు జయ శ్రీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిద్దయ్యగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఆలయ కమిటీ అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ ఆధ్వర్యంలో భక్తాదులు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ కమిటీ, భక్తాదులు, దాతల పేరిటన ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం సంకారపు జయ శ్రీ మాట్లాడుతూ పట్టణంలో 600 సంవత్సరాల క్రిందట వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం పునర్నిర్మానం అవుతుందని, ప్రస్తుతం కమిటీ వారు దాతల సహాయ సహకారముతో నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రతి భక్తుడు తనకున్న దానిలో ఆలయానికి వస్తురూపేనా నగదు రూపేనా ఇవ్వాలని వారు కోరారు. ఈ ఆలయ నిర్మాణం పూర్తి కావాలంటే దాతలు మరింత ముందుకు రావాలని వారు విన్నవించుకున్నారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఉత్తర ద్వారం తరపున భక్తాదులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో గడ్డం పార్థసారథి, డాక్టర్ నరసింహులు, అంబటి అవినాష్, అజంతా కృష్ణ, పుట్లూరు నర్సింహులు, జయప్రకాష్, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

# నంది ఓబులేసు దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**-భక్తులకు అన్నదానం..**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పాపిరెడ్డి పల్లి గ్రామం సమీపంలోని కొండలో వెలసిన నంది ఓబులేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. ముక్కోటి ఏకాదశి హిందువులకు పర్వదినంగా భావిస్తారు. పర్వదినాన్ని పురస్కరించుకొని నంది ఓబులేశ్వర స్వామి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి వివిధ రకాల పూలతో అలంకరించారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు ద్వారం ద్వారా నంది ఓబులేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# మారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు..

**-ప్రత్యేక పూజలు గావించిన జిఎం సురేశ్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని వైకుంఠ ఏకాదశి సందర్భంగా గుమ్మ యగారిపల్లిలో వెలసిన మారమ్మ దేవాలయంలో దేవా స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ సోదరుడు జిఎం సురేష్ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ పూజారి దేవా స్వామి సురేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీ నారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు ఈశ్వర్రెడ్డి, భజన్ శ్రీ శంకర సాగునీటి సంఘం అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, ముద్దు కృష్ణ, శేషు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

**- మాజీ మంత్రి ఉషశ్రీ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** తొలి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మండల కేంద్రంలోని పాత ఊర్లో ఉన్న వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా వెంకటేశ్వరని ప్రజలందరికీ ఆశీస్సులు ఉండాలని మాజీ మంత్రి ఉషశ్రీ కోరారు. శుక్రవారం వైసిపి శ్రేణులతో కలిసి, స్వామి వారికి ప్రత్యేక పూజ చేయించారు. ఉత్తర వైకుంఠ ద్వారం ద్వారా స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగ ఆలయ అర్చకులు ఉషశ్రీ కి శటగోపం పెట్టి ఆశీర్వదించారు. ఆలయ కమిటి సభ్యులు శాలువాతో మాజి మంత్రి ని సన్మానించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆమె వెంట సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, జెడ్పిటిసి డిసి అశోక, కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, సూర్య ప్రతాప్ రెడ్డి, గూడూరు రమేష్, టైలర్ గంగాధర, బాబు, రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ధర్మవరంలో ఎంప్లాయిస్ మెగా షటిల్ టోర్నీ

**ధర్మవరం రెవెన్యూ డివిజన్ అధికారి మహేష్ చేతుల మీదుగా కరపత్రాలు విడుదల**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 మరియు 2 వ తేదీలలో ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతిలో ధర్మవరం ఎంప్లాయిస్ మెగా షటిల్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతోంది. ఈ టోర్నమెంట్లో ధర్మవరం పట్టణంలో గల ఉద్యోగస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని మెగా షటిల్ టోర్నమెంట్ను నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ప్రసాద్, ప్రవీణ్, నరసింహమూర్తి, శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ టోర్నీలో పాల్గొనే వారు ఈ నెల 25వ తేదీలోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఎంట్రీఫీజు రూ.600 చెల్లించాలన్నారు. ఈ టోర్నీలో గెలుపొందినవారికి మొదటి బహుమతి రూ.10,000, రెండవ బహుమతి రూ.5వేలు, టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మెమెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9701213058, 8073459509, 8179774420 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## భారత ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా 'నమస్తే ప్రోగ్రాం' అవగాహన




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా "నమస్తే ప్రోగ్రాం" లో భాగంగా హిందూపూర్ మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ పి .శంకర్ మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో నమస్తే ప్రోగ్రాం కార్యక్రమం గురించి ప్రజలకు ఆటోకు ఒక బ్యానర్ ద్వారా మైక్ అనౌన్మెంట్ తో పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ దాని వలన ఉపయోగాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రతి సెప్టిక్ ట్యాంక్ మరియు భూగర్భ డ్రైనేజీ వర్కర్ కు మీ సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన దేవాలయాలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పలు దేవాలయాల్లో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా మహావిష్ణువు సందర్శించుకో వడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్థానిక హరిహర దేవాలయం లో వెంకటేశ్వర స్వామిని వైకుంఠ ఏకాదశి సందర్భంగా మహావిష్ణు రూపంలో అలంకరించడం జరిగింది. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా మహా విష్ణువు సందర్శించుకున్న ముక్తిలభిస్తుందని, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు లభిస్తాయని భావించి ప్రజలు తెల్లవారు జామునే బారులు తీరారు. భక్తులకు దేవాలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వెయ్యి అరటి చెట్లను నరికిన గుర్తు తెలియని వ్యక్తులు





పుట్లూరు,మేజర్ న్యూస్ :పుట్లూరు మండలం కొండుగారికుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సుదర్శన్ నాయుడు అనే రైతుకు చెందిన వెయ్యి అరటి చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. దాదాపు 5 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## గోకులం షెడ్లను ప్రారంభించిన టిడిపి నాయకులు



నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండల పరిధిలోని పర్వతం శివయ్య అనే రైతుకు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన గోకుల్ షెడ్డును తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల ఆంజనేయులు,ఆకుల విజయకుమార్ బాబు, సర్పంచ్ మన్నిలా సుప్రియ, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది.ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ. 2.30 లక్షలతో గోకులం షెడ్డును నిర్మించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ తిప్పన్న,మాజీ మండల కో ఆప్షన్ మహమ్మద్ సాలేహ,వార్డ్ మెంబెర్ నాగభూషణం, ఆకుల అనిల్, బాలనాగి నరేష్, బుడిగి సుబ్బారాయుడు, మాజీ ఎంపీటీసీ వేణుగోపాల్, పసావుల రామకృష్ణ, వల్లం అనిల్, చిన్నా చౌదరి, తలారి కార్తీక్, వినోదం కుళ్లాయప్ప, ఇస్మాయిల్, నందవరం కుళ్లాయప్ప, మల్లారెడ్డి, సోడాల శ్రీధర్, పాల్గొన్నారు.

## గోకులం షెడ్లను ప్రారంభించిన టిడిపి నాయకులు..



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండల పరిధిలో గల రత్నగిరి గొల్లహట్టి గ్రామస్తుడు రైతు సిద్ధప్పకు చెందిన గోకుల షెడ్డును శుక్రవారం రోజు రొళ్ల మండల టిడిపి నాయకులు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ..రైతులకు రైతాంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని వీటిని రైతులు సద్వినియోగ పరచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ దాసిరెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గురుమూర్తి స్వామి నాయకులు వెంకటేష్ ఓబులప్ప తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - గోకులం షెడ్‌ను ప్రారంభించిన తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వం లో పేద ప్రజలకు మంచి చేసే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపడుతోందని మాజీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు.: మండల పరిధిలోని బుళ్ళసముద్రం గ్రామంలో శుక్రవారం గంగ రత్నమ్మ అనే మహిళ రైతుకు చెందిన గోకుల్ షెడ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ. 1. 85 లక్షలతో గోకులం షెడ్ ను ప్రారంభించామన్నారు.రైతాంగానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. అదేవిధంగా నియోజక వర్గంలో కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ లక్ష్మీనారాయణ . మాజీ సర్పంచ్



జైపాల్ , కల్లుమరి సర్పంచ్ నాగరాజు , కౌన్సిలర్ ఉమా శంకర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జ్ నరేష్ కన్నా , రవీంద్రారెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రఘురాం , బిజెపి నాయకుడు చంద్రశేఖర్ ' నాగేంద్ర .ఎపిడి లక్ష్మీనారాయణ , ఏడి ,ఉమర్ . నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాలెం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ..



రొళ్ల మేజర్ న్యూస్:వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా రొళ్ల మండల పరిధిలో గల కొత్తపాలెం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆయనతో పాటు కౌన్సిలర్ ఉమా శంకర్ తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు కాపు రామాంజనేయులు రవీంద్రారెడ్డి రఘురాం తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామిని దర్శించుకోవడం జరిగినది.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం బుక్కపట్నంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు శ్రీ మహావిష్ణువు లక్ష్మీనారాయణ రూపంలో ప్రత్యేక అలంకరణ నడుమ భక్తులు దర్శనమిచ్చారు.వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉత్తర ద్వార దర్శనం కోసం ఉదయం నుండే భక్తులు భారీగా తరలివచ్చారు వైకుంఠ ఏకాదశి పర్వదినాన శ్రీమహావిష్ణువుని దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని 33 కోట్ల దేవతలు ఒకే దగ్గరికి వచ్చినటువంటి పరమపావన రోజు అని ఆ శ్రీమన్నారాయణ భూమిపైకి వచ్చి భక్తులను కటాక్షిస్తాడని ఆలయ అర్చకులు భక్తులకు ఉపదేశించారు తదనంతరం శ్రీ లక్ష్మీ నారాయణ రూపంలో ఉన్న శ్రీమన్నారాయణ బుక్కపట్నం పురవీధుల్లో ఊరేగింపు జరిగింది

## నేడు గోకులం షెడ్లు ప్రారంభోత్సవం

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలో పాడి రైతుల కోసం ప్రభుత్వం మంజూరు చేయగా, రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్ల ను నేడు ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో అంజనప్ప తెలిపారు. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా గౌకనపేట, ధనియానిచెరువు, వెలిచెలిమల, ఎన్ పి కుంట పంచాయతీలలో ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందని, అధికారులు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని అరేపేట నరసింహాస్వామి దేవాలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలో ఉత్తర ధ్వారం ధ్వారా శ్రీ అహోబిల నరసింహాస్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అదే విధంగా లక్ష్మీనరసింహాస్వామి స్వామి వారి కి అభిషేకం మరియు మహా మంగళ హారతి కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు అనంతరం స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసా దాలను

## సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : బీసీ కార్పొరేషన్ ద్వారా గొర్రెలు, పశువులు, కిరాణా షాపులు తదితర వాటికి ఓబి ఎంఎంఎస్ నందు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ లో తెలిపారు. అలాగే దరఖాస్తు దాని వయసు 21-60 సంవత్సరాల లోపు వారు దరఖాస్తు లకు అర్హులని పేర్కొన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ సామాజిక వర్గం యువత బి ఫార్మసీ ఎం ఫార్మసీ చేసినవారికి జనరిక్ ఫార్మసీలు ఏర్పాటుకై ఇతర స్వయం ఉపాధి పథఖానికి దరఖాస్తు కూడా చేసుకోవచ్చున్నారు. ఈనెల 8 నుంచి 16వ తేదీ లోపు దరఖా స్తులు చేసుకోవాలని కోరారు.

## నీలకంఠాపురంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు..



మడకశిర మేజర్ న్యూస్:మండల పరిధిలోగల నీలకంఠా పురం గ్రామంలో వెలసిన రంగనాథ స్వామి ఆలయంలో జరిగిన వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో ఆలయ కమిటీ చైర్మన్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి కుటుంబ సమేతంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు వీరితోపాటు గ్రామ ప్రజలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఈ వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపా కటాక్షం పొందారు.

## శింగనమల ప్రజా వేదికలో అందించిన ఫిర్యాదుకు స్పందన



నార్పల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నార్పల మండల టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు అందించిన ఫిర్యాదుకు స్పందన వచ్చింది.ఈ సందర్బంగా ఆకుల బాబు మాట్లాడుతూ నార్పల మండల కేంద్రంలో నూతనంగా ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజా వేదికలో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సంబంధిత అధికారులను పంపి బస్టాండ్ నిర్మాణం కోసం ఆర్టీసీ అధికారులు పాత బస్టాండులోని సమస్యను చూసి శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ పరిశీలించడం జరిగింది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో

# దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోంది..

### – కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి






**శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లాలోని పాల సముద్రం లో నాసిన్ వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. పాల సముద్రం లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమిలో 74వ ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ (ఐ ఆర్ ఎస్) పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. కేంద్ర ఆర్థిక సాయం మంత్రికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా ఎస్పీ వి.రత్న పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఆయనతో పాటు ఐఆర్ఎస్ అధికారి ఓ ఎస్ హెచ్. అల్కేష్ ఉత్తమ్, ఐపీఎస్ నీరజ్ మిశ్రా, కలెక్టర్ చేతన్, ఎస్పీలు రత్న, రవీంద్ర గుప్తా పాల్గొన్నారు. మొదటి సారిగా నాసిన్ అకా డమీకి వచ్చిన మంత్రి పరేడ్ ను పరిశీలించి, ట్రైనీ ఐపీఎస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ట్రైనీ ఆఫీసర్లకు బంగారు పథకాలను అందిం చారు. ఈ సందర్భంగా మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాలు ప్రవేశపెట్టి పేద బలహీన వర్గాల యువతి యువకులకు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తుందన్నారు. 2047 నాటికి వికసిత భారత్ ద్వారా భారత దేశ దిశా దశ నిర్దేశాన్ని మార్చడమే ముఖ్య ఉద్దేశమని పంకజ్ చౌదరి తెలిపారు. ఈ 74వ బ్యాచ్ ద్వారా ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ ద్వారా బయ టికి వచ్చే ఆఫీసర్లు దేశంలోని నలుమూలల వారి సేవలను అందిం చడంలో పరి పూర్ణుల అవుతారు ఆశిస్తున్నా నని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: రహదారి ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రాంతాల్లో రహదారి ప్రమాదాలపై ప్రజలందరికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వాహన దారులకు, పాఠశాలల విద్యార్థులకు రహదారులపై జరిగే ప్రమాదాలపై, వాటిని ఎలా అరికట్టాలి అనే వాటిపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ పోలీస్ , రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పిద్దామని, అలాగే వాహనదారులకు హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరించడం వల్లా కలిగే ప్రయోజనాలు తెలియజేయాల్సి ఉందన్నారు. ప్రమాదాలు జరగకుండా అరికట్టాలని తెలిపారు. అవగాహన ర్యాలీ లు నిర్వహించి ప్రజలాలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా రవాణా శాఖ వారిచే తయారు చేయబడ్డ కరపత్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించారు.

# పాడిపశువుల సంరక్షణ రైతుకు భారం కాదు.. లాభదాయకం చేస్తున్నాం

### – గోకులం షెడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



రామగిరి మేజర్ న్యూస్ : పాడిపశువుల సంరక్షణ అంటే రైతుకు భారం కాదు.. లాభదాయకంగా మారుస్తున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి, రామగిరి మండలాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న గోకులం షెడ్లను ఆమె అధికారులు, రైతులు, టీడీపీ నాయకులతో కలసి ప్రారంభించారు. పల్లెపండుగ – పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గోకులం షెడ్డును ఆమె ప్రారంభించారు. అలాగే నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్లను పరిశీలించారు. లబ్ధిదారులను అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామంలో పూర్తైన రెండు గోకులం షెడ్స్ ను స్థానిక మండల, పంచాయతీ నాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు. అనంతరం కుళ్లాయప్ప అనే రైతు సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒక పండుగ వాతావరణంలో గోకులం షెడ్ల ప్రారంభోత్సవం జరుగుతోందన్నారు. నేటి నుంచి వరుసగా మూడు రోజుల పాటు ఈ ప్రారంభోత్సవాలు ఉంటాయన్నారు. కనగానపల్లి మండలంలో మొత్తం 109షెడ్లు మంజూరు కాగా.. ఇప్పటికే 58పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఒక్క ముత్తవకుంట్లలో 11మంజూరైనట్టు వివరించారు. రామగిరి మండలంలో 56 మంజూరు కాగా 15ఇప్పటికే పూర్తయ్యాయని..మిగిలినవి త్వరలోనే పూర్తి చేస్తారన్నారు. ఒక్క పాపిరెడ్డిపల్లిలోనే 6 షెడ్లు మంజూరు కాగా మూడు పూర్తైనట్టు తెలిపారు. ప్రభుత్వం రైతుల విషయంలో ఎక్కువ చొరవ తీసుకుంటోందన్నారు. షెడ్లు మంజూరైన చోట టెక్నికల్ శాంక్షన్ వచ్చిన వెంటనే జియో ట్యాగింగ్ తప్పనిసరిగా చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. వంద శాతం టెక్నికల్ శాంక్షన్, జియో ట్యాగింగ్ చేయించాలన్నారు. భౌతికంగా పనులు పూర్తి అయిన చోట అందుకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం గోకులం షెడ్ల నిర్మాణం జరగాలన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



## ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎంపీ

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్తర రాజగోపురం కింద ఉన్న స్వామివారిని హిందూపురం ఎంపీ బికే పార్థసారథి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. వారి వెంట టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్ భాను పలువురు నాయకులు ఉన్నారు.

## లేపాక్షి దేవాలయాన్ని సందర్శించిన కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం రోజున కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరందేవాదాయ శాఖ అధికారి ఎం హెచ్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో సత్కరించారు. తదనంతరం ఆలయ విశిష్టతను గూర్చి పురావస్తు శాఖ గైడ్ల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్టిఓ ఆనంద్ కుమార్, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, సీఐ కె జనార్ధన్, లేపాక్షి ఎస్సై నరేంద్ర పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరించాలి

-సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, పారిశుధ్యకార్మికుల రిలేనిరాహారదీక్షలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** తమ సమస్యలను పరిష్కరించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఇం జనీరింగ్, పారిశుద్యకార్మికులు శుక్రవారం రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. వీరికి ఇంజనీరింగ్ కమిటి నాయకులు లింగరాజు, సూర్యనారాయణ, మున్సిపల్ పాఠశాలల ఆయాల యూనియన్ నాయకులు చౌడమ్మ, జయమ్మలు సంఘీబావం తెలిపారు. ఈ సందర్బంగా సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్లు అయూబ్ఖాన్, ఎల్ ఆదినారాయణలు మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్యకార్మికులు సమస్యల పరిష్కారం కోసం అనేక మార్లు వినతిపత్రాలు అందించిన ఫలితంలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను సంబంధించిన జీఓలను వెంటనే విడుదలచేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, జీఓ నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులరైజ్ చేయాలని, ఈఎస్ఐ అనుపత్రిని ఏర్పాటు చేయాలని డిమాం డే చేశారు. అదేవిధంగా చనిపోయిన వారి కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 44 కార్మికచట్టాలను అమలుచేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్కుమార్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికసంఘం నాయకులు అనిల్కుమార్, దస్తగిరి, పెద్దన్న, కాటమయ్య, బాబు, సురేశ్, పారిశుద్యకార్మికసంఘం నాయకులు కేశవ,రామకృష్ణ,ఓబుళపతి,ఓబులేశు, ముత్యాలమ్మ పాల్గొన్నారు.

## తొక్కిసలాటలో చనిపోయిన వారికి సంతాపం

-ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ధర్మవరం ఇంచార్జ్ నిడిమామిడి విష్ణు నారాయణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం లో జరిగిన తొక్కిసలాటపై ఉన్నత స్థాయిలో విచారణ చేయాలని. ధర్మవరం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకుడు నిడిమామిడి విష్ణు నారాయణ పేర్కొన్నారు. అంతేకాకుండా మృతుల కుటుంబాలకు రూ. 25లక్షలు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం సరైనది కాదు అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు క్షతగ్రాతులకు మెరుగైన వైద్యం, రూ. 25లక్షలు నష్టపరిహారం చెల్లించి, బాద్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేకాక లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసి కుడా అందుకు తగినవిదంగా ఏర్పాట్లు చేయడంలో టీటీడీ వైపల్యం చెందింది అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ జరిగిన సంఘటనని అధికార మరియు ప్రతిపక్ష పార్టీ నాయకులు రాజకీయ కోణంలో పరిగనించకుండా ప్రాణానష్టం జరిగిన సామాన్య ప్రజలకు న్యాయం జరిగే విదంగా అలోచించాలని పేర్కొన్నారు. అలాగే ముమ్ముందుకు ఇలాంటి సంఘటనలు జరగకుండా టీటీడీ ముందుగా అలోచించి సమీక్షా ఏర్పాటు చేసుకొని ప్రజల ప్రాణనష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకొనే విందంగా ఆలోచించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ధర్మవరం ఇంచార్జ్ విష్ణు నారాయణ తెలియజేశారు.

## సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలి..

.సిపిఐ నాయకుల డిమాండ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని సూపర్ సిక్స్ లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు నాలుగు లక్షల రూపాయలు హౌసింగ్ సాంక్షన్ చేసి పక్క ఇండ్లు కట్టిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలస్వామి డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు ఏ ఒక్కరికి ఎక్కడ కూడా ఒక సెంటు స్థలము ఇచ్చిన పాపాన పోలేదని, మండల కేంద్రంలో ఎమ్మార్వో లేరు, ఆర్ఐ, వీఆర్వోలు తగినంత స్టాఫ్ లేరని, మంత్రి నియోజకవర్గంలో ఇలా ఉంటే ఇంకా రాష్ట్రవ్యాప్తంగా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఇన్చార్జి ఎమ్మార్వోలు ఆఫీసుకు సక్రమంగా రాకోకుండా పేదలు ఇచ్చిన అర్జీలు స్వీకరించకుండా పేదలు ఆఫీసులో చుట్టూ తిరుగుతూ నెలలు గడుస్తున్నా వారు ఇచ్చిన అర్జీలకు ఎటువంటి సమస్య పరిష్కారం చేయకుండా ఇన్చార్జి ఎమ్మార్వో దాటవేసే ధోరణిలో కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మండలానికి పర్మినెంట్ ఎమ్మార్వో ని తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వే నెంబరు 700లో గత వైసీపీ ప్రభుత్వంలో వేసుకున్న గుడిసెలు పేదలు కట్టుకున్న రూములను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్ధరాత్రి నిద్రిస్తున్న టైం లో రెవెన్యూ సిబ్బంది పోలీసులు నాలుగు జెసిబి లు 20 ట్రాక్టర్లతో అక్కడ ఉన్న ఇళ్ల నేలమట్టం చేసి అక్కడ ఉన్న సిమెంటు ఇటుకలు సిమెంట్ రేకులు అక్కడ ఉన్న ఇంటిలో ఉన్న సామాగ్రి అంతా దౌర్జన్యంగా పంచాయతీ వారు రెవెన్యూ వారు తీసుకుపోయి అమ్ముకోవడం జరిగింది. నష్టపోయిన పేదలంతా ఏకమై ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర 30 గంటలు దీక్ష చేయడం జరిగింది స్పందించిన ఎమ్మార్వో మాది తప్పైపోయింది మీ తొలగించిన ఇళ్లకు నష్టపరిహారం కట్టిస్తాము తొలగించిన చోటే మీకు స్థలాలు పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు కట్టిస్తామని చెప్పిన ఎమ్మార్వో ఈరోజు ట్రాన్స్ఫర్ అయిపోయారు. ఇప్పుడు వచ్చిన ఇంచార్జి ఎమ్మార్వో దృష్టికి పలమార్లు అర్జీల రూపంలో విన్నవించిన దాటవేసే ధోరణిలో కాలయాపన చేస్తూ పేదలను ఆఫీస్ చుట్టూ తిప్పించుకుంటూ ఇచ్చిన అర్జీలకు ఎటువంటి సమస్య పరిష్కారం చేయలేదు. అందుకోసం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు ఇల్లు లేని నిరుపేదలు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారంతా ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా చేయడం జరిగింది. ఎంతసేపు ధర్నా చేసిన అక్కడికి ఎమ్మార్వో గాని స్టాఫ్ గాని వచ్చిన పాపాన పోలేదు, ఎమ్మార్వో ఆఫీస్ లో ఉన్న వీఆర్వో అక్కడికి వచ్చి సారు విజయవాడకు పోయారు అర్జీలు తీసుకోమన్నారని చెప్పడం జరిగింది. స్పందించిన నాయకులు పేదలు వారు వెంట తెచ్చుకున్న వ్యక్తిగత అర్జీలు అన్నపూర్ణమ్మ వీఆర్వో గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యువసేన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంజనమ్మ, సిపిఐ నాయకులు ఆంజనేయులు, తిమ్మయ్య, ఈశ్వరప్ప, హెచ్ కే ఆంజనేయులు, సుజాతమ్మ, పాపిరెడ్డి, రజిని, పి లక్ష్మీనరసమ్మ, శోభ, శివమ్మ, గంగమ్మ, మనీ రత్న, గిరిజ, ఎల్వి రామాంజనమ్మ, ఎల్వి అనిత, సివి భార్గవి సివి శివమ్మ సివి అశ్విని సి వి శోభ, ఎల్ లక్ష్మీ బాయ్, పెయింటర్ వెంకటేశు, పార్వతి, లక్ష్మీ, లక్ష్మీనారాయణ, ఏ రామాంజనేయులు, శాంతమ్మ, అలివేలమ్మ, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రతి దేవాలయంలో కూడా ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలను ఆలయ అర్చకులు పూజారులు ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం ఉదయం నుండి పాత ఊరులో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం చౌడమ్మ దేవాలయం కొత్తపల్లి క్రాస్ లో వెంకటేశుని దేవాలయం ఇతర దేవాలయాల లో కూడా పెద్ద ఎత్తున ప్రత్యేక అలంకరణలను ఏర్పాటు చేసి భక్తులకు వివిధ రకాల దర్శన భాగ్యం కలిగించారు ప్రతి దేవాలయంలో కూడా భక్తులు పెద్ద ఎత్తున హాజరై తమ ముక్కులను తీర్చుకొని అక్కడ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ కమిటీ అర్చకులు పూజారులు కమిటీ సభ్యులు వివిధ పార్టీ నాయకులు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకమని పలువురు భక్తాలు వ్యక్తపరిచారు. కార్యక్రమాలలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి...

సూపర్వైజర్ గంగా భవాని

**రామగిరి మేజర్ న్యూస్** రామగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త హెల్పర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాభవాని తెలిపారు. సూపర్వైజర్ గంగాభవాని మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల ఖాళీలు చెర్లోపల్లి ఎస్సీ రోస్టర్, గరిమెకులపల్లి బీసీ- సి రోస్టర్, ఉన్నట్టు తెలిపారు. అలాగే అంగన్వాడి ఆయా ఖాళీలు గంగంపల్లి రోస్టర్ ఎస్సీ, పోలేపల్లి 1 ఓ సి, పోలేపల్లి 2 ఎస్సి, రామగిరి 2 బి సి - బి , సుద్దుకుంటపల్లి ఓసి, రోస్టర్ లో ఖాళీలు ఉన్నట్టు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## టిడిపి కార్యకర్తలను పరామర్శించిన తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు



**రామగిరి మేజర్ న్యూస్** పేరూరుపంచాయతీ పేరూరు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త అన్వేష్ గత రాత్రి బైక్ ఆక్సిడెంట్ గురికాగా ఎడమ కాలుకు ఫ్రాక్చర్ కాగా ప్రైమ్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన సందర్భంగా మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు డాక్టర్ రామ్మోహన్ చౌదరి, కొండాపురం రాజు తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## గోకులం షెడ్స్ ప్రారంభించిన కూటమి నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ ద్వారా రైతులకు సబ్సిడీ గోకులం షెడ్లను మంజూరు చేసింది. ఈ సందర్భంగా కూటమీ నాయకులు గోకులం షెడ్స్ను శుక్రవారం ప్రారంబించారు. మండలి పరిధిలోని సింగిరెడ్డిపల్లి, బుదిలి, గుత్తివారిపల్లి షెడ్స్ ను ప్రారంభించడం జరిగింది. గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్ ఉపాధి హామీ నిధులతో షెడ్డు నిర్మించుకుని నిర్మాణం పూర్తి చేసుకొని ప్రభుత్వ అధికారులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులతో షెడ్డును ప్రారంభోత్సవం చేశారు. కూటమి ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటూ వారికి ఉపాధిని కల్పిస్తున్నారని రైతుల కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, పెనుగొండ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తమ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఈశ్వర్ రెడ్డి, శంకర, ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో నరేంద్ర, ఏపీఓ వరప్రసాద్, ఫీల్ అసిస్టెంట్ వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

### పాడి పరిశ్రమలను

# ఆదుకోవడమే లక్ష్యంగా గోకులం షెడ్లు మంజూరు



పట్టణంలో గోకులాన్ని ప్రారంభిస్తున్న ప్యారం కేశవానంద




ఇంద్రావతిలో గోకులాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు

**మండలంలో గోకులాలను లాంఛనంగా ప్రారంభించిన అధికారులు, తేదేపా నాయకులు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వ్యవసాయంతో పాటు పశు పోషణ ను మెరుగుపరిచి రైతులు ఆదుకునే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు, వాటికి అవసరమైన ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, ఉపాధి ఏపీవో విమల తెలిపారు. శు క్రవారం పట్టణముతో పాటు మండలంలోని చిన్న ముష్టూరు, ఇంద్రావతి గ్రామాల్లో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న గోకులాలను అధికారులు, తెదేపా నాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. పట్టణంలోని ఏడవ వార్డుకు చెందిన లింగుట్ల అశోక్, లింగుట్ల రామ్మోహన్ చౌదరి పూర్తి చేసుకున్న గోకులాలకు ఎంపీడీవో రవి ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించగా తెదేపా నాయకులు ప్యారం కేశవానంద రిబ్బన్ కత్తిరించి గోవుల షెడ్డు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ వెలిగొండ నరసింహులు, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఉరవకొండ పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్, తెదేపా నాయకులు నర్రా కేశన్న, కౌకుంట్ల రవి, వార్డు సభ్యులు రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, బి.గోపాల్, ఉపాధి సిబ్బంది వంద్రప్ప, రవి, రామకృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని చిన్నమస్టూర్ గ్రామ రైతు ఆవుల నగేష్ పశువుల షెడ్డును తెదేపా నాయకులు నెట్టెం రాంబాబు , ఎంపీడీవో రవి ప్రసాద్, ఏపీవో విమల తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఇంద్రావతి గ్రామానికి చెందిన కురుబ మారుతి పూర్తిచేసిన గోకులాన్ని మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పశు పోషణలో రైతులు రాణించాలని కూటమి ప్రభుత్వం వారికి గోకులం షెడ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నాలుగు నుంచి ఆరు గేదెలు పోషించేందుకు షెడ్ల నిర్మాణానికి 90 శాతం ఉపాధి నిధులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. లబ్ధిదారుని వాటా పది శాతం మాత్రమేనని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు కృషితో మండలానికి 48 చొప్పున గోకులాలు మంజూరైనట్లు తెలిపారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ మంజూరైన మిగతా గోకులాల నిర్మాణం వేగవంతం అయ్యేలా లబ్ధిదారులను చైతన్యం చేయాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్, సచివాలయ కార్యదర్శి యుగంధర్, తెదేపా శ్రేణులు, ఉపాధి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే ధ్యేయం

**-రోటరీ క్లబ్ కమిటీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని సాంస్కృతిక మండలిలో ఈ నెల 19వ తేదీ ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) నిర్వహించబడు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఆపరేషన్ల వైద్య శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ- అనంతపురం జిల్లా వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో,కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. శిబిరంలో కంటి వైద్య చికిత్సలు నిర్వహించుకున్న పిదప, ఆపరేషన్లకు ఎంపికైన వారికి పూర్తిగా ఉచిత వసతి తో పాటు ఉచిత ఆపరేషన్లు, ఉచితంగా కంటి అద్దాలు, ఉచిత రవాణా సౌకర్యం కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. శిబిరానికి వచ్చువారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డులతో ఏదేని ఒకటి రెండు జిరాక్స్ కాపీలతో, మూడు ఫోటోలతో తప్పకుండా రావాలని తెలిపారు. అదేవిధంగా ఈ హెచ్ ఎస్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు మిగిలిన ఏ కార్డులు కూడా తీసుకొని రావలసిన అవసరం లేదని వారి స్పష్టం చేశారు. వైద్య శిబిరంలో దాతలుగా సింగం రెడ్డి వెంకట లక్ష్మమ్మ, సింగం రెడ్డి రామిరెడ్డి-రిటైర్డ్ టీచర్, కోడలు సింగం రెడ్డి మమత, కుమారుడు సింగం రెడ్డి వెంకటరామిరెడ్డి వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. క్యాంపు చైర్మన్ విజయభాస్కర్ వ్యవహరిస్తారని తెలిపారు. అదేవిధంగా మా రోటరీ క్లబ్ లో కూడా నేత దానం చేస్తూ అందత్వాన్ని నివారించాలని తెలిపారు. రెండు జీవితాలలో వెలుగు కూడా నింపాలని వారు తెలిపారు. రక్తదానం చేస్తూ ప్రాణదాతలు కావాలని కూడా తెలిపారు. కావున ఈ ఉచిత కంటి వైద్య శిబిరమును పట్టణములోని, గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కృష్ణమూర్తి, కొండయ్య, సత్రశాల ప్రసన్నకుమార్, శివయ్య, గట్టు హరినాథ్, రత్నశేఖర్ రెడ్డి,రమేష్ బాబు, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు అంబికా, శుక్లాదేవి తదితరులు పాల్గొన్నారు.

**భక్తాదులకు భోజనపు ప్యాకెట్లు పంపిణీ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయము నుండి వచ్చు భక్తాదులకు రోటరీ క్లబ్ తరఫున దాదాపు 500 మందికి భోజనపు ప్యాకెట్లతో పాటు, వాటర్ ప్యాకెట్స్ కూడా పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. దీంతో రోటరీ క్లబ్ చేస్తున్న ఇటువంటి సేవలు పట్ల భక్తాదులు కూడా కృతజ్ఞతలను తెలియజేశారు.




## మాస్టర్ వీవర్ డిసి వెంకటేశ్‌కు పరామర్శ

**- మాజీ మంత్రి ఉషశ్రీ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని డివల్ రోడ్‌లో నివాసులైన మాస్టర్ వీవర్ డిసీ వెంకటేష్ ను శు క్రవారం మాజీ మంత్రి ఉషశ్రీ పరామర్శించారు. శుక్రవారం డిసి వెంకటేష్ స్వగృహంకు వెళ్లి ఆయన్ని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోవాలని త్వరగా కోలుకోవాలని తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఆమె వెంట జడ్పిటిసి డిసి అశోక్, టౌన్ ఉపాధ్యక్షుడు మంజునాథ్, గుడిపల్లి కళ్యాణ్, ఆంజనేయులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజతలు తెలిపిన టిడిపి నాయకులు పట్నం నాగేష్



**శింగనమల,మేజర్ న్యూస్** :శింగనమల మండలం వెస్ట్ నరసాపురం గ్రామంలో మహిళా రైతు పద్మావతమ్మ నిర్మించిన గోకుల్ షెడ్డును శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు పంచాయితీ సర్పంచ్ గుజ్జల వెంకట్రాముడు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పట్నం నాగేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలియజేశారు. అదే విధంగా పాడి, పరిశ్రమకు ప్రోత్సాహం అందిస్తూ రైతుల కోసం గోకుల్ షెడ్లను ఏర్పాటు చేస్తుండటం సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్నం నాగేష్ ,మాజీ డీలర్ ప్రసాద్, గుజ్జల శివ,వెంకటరమణ,జానగాని శివయ్య,బ్యాళ్ళ లింగమయ్య,లక్ష్మీనారాయణ సీసీ ఓబులేసు, గాయిత్రి, ఫీల్డ్ అసిస్టెంట్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొంతు కోసుకుని వ్యక్తి ఆత్మహత్య

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఆస్తి పంపకం విషయంలో ఇంట్లో భార్య పిల్లల ఒత్తిడి తట్టుకోలేక గొంతు కోసుకొని, ఆ నొప్పి తట్టుకోలేక కరెంటు పట్టుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయదుర్గం మండలం కాశీపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు మరియు బంధువులు తెలిపిన వివరాల మేరకు హరిజన నాగప్ప కుమారుడు హరిజన రాజు(50)కు ఇద్దరు భార్యలు , నలుగురు పిల్లలు. ఇందులో పెద్ద భార్య కుమారుడు వీరాంజనేయులు ఆస్తి పంపకం చేయాలని, తనకు ఇల్లు ఇవ్వాలని తండ్రిని డిమాండ్ చేయసాగాడు. అయితే అందుకు చిన్న భార్య ససేమిరా అంటు వద్దని వారించేది. వీరి ఇరువురి ఒత్తిడి తట్టుకోలేక హరిజన రాజు గురువారం అర్ధరాత్రి గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ నొప్పి భరించలేక ఇంట్లో కరెంటు పట్టుకుని మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘటనపై రాయదుర్గం అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పండగ వాతావరణంలో గోకులం షెడ్లు ప్రారంభోత్సవాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకం కింద అనంతపురం రూరల్ మండలంలోని కందుకూరు, ఆకుతోటపల్లి, మన్నిలా, పూలకుంట గ్రామాలలో పూర్తి చేసుకున్న గోకులం షెడ్ల ప్రారంభోత్సవాలు శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీల్లో పండుగ వాతావరణం లో అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీడీవో దివాకర్, టిడిపి మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పశువులు, గొర్రెలు పెంపకం కోసం ప్రభుత్వం సబ్సిడీతో గోకులం షెడ్ల నిర్మాణం జరుగుతుందని, ఇవి రైతులకు, ప్రజలకు ఎంతో ఉపయోగమని తెలిపారు. ప్రభుత్వం ఒకో గోకులం షెడ్డు కు రూ. 2.30 లక్షలు ఇస్తోందని, ఇందులో ప్రభుత్వ సబ్సిడీ రూ.2.07 లక్షలు, లబ్ధిదారుడు రూ.23 వేలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రజలు సొంతంగా ఖర్చు పెట్టుకుని షెడ్లు నిర్మాణం చేసుకోవాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, ఈ పథకం ప్రభుత్వం మంజూరు చేయడంతో ఎంతోమంది ప్రజలకు మేలు లబ్ధి చేకూరింది అని తెలిపారు. ఆయా గ్రామపంచాయతీలో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో రెండుసెంట్ల స్థలాలు ఇవ్వాలి

## సీపీఐ తాలూక కార్యదర్శి జె మల్లిఖార్జున



**కూడేరు, మేజర్ న్యూస్ :** అర్హులైన పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని సీపీఐ తాలూకా కార్యదర్శి జె మల్లిఖార్జున డిమాండు చేశారు. శుక్రవారం సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కూడేరులోని తహసిల్దార్ కార్యాలయం ముందు పేదలతో కలిసి వ్యక్తిగత అర్జీలు స్వీకరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో తాలూకా కార్యదర్శి జె.మల్లి కార్జున మాట్లాడుతూ ఎన్నికలు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 8నెలలు పూర్తి కావస్తున్నప్పటికి ఇళ్లస్థలాలు గురించి మాట్లాడటం లేదన్నారు. ఇప్పటికి గ్రామాల్లో, పట్టణాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలు కోకొల్లలుగా వున్నారన్నారు. వెంటనే అర్హత కలిగిన పేదలకు స్థలాలతో పాటు ఇళ్ల నిర్మిచాలని డిమాండ్ చేశారు. పేదకు విద్యుత్ చార్జీలు పెంచి నడ్డి విరుస్తున్నారాన్నారు. పెంచిన విద్యుత్. చార్జీలు ట్రూ ఆఫ్ చార్జీలు. 6072.కోట్లు.సర్దు బాటు చార్జీలు 9412.కోట్లు.వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నారాయణమ్మ, వజ్రకరూరు మండల కార్య దర్శి సుల్తాన్, సిపిఐ సీనియర్ నాయకులు రమణ, రమనప్ప, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మల రాయుడు, మండల సహాయ కార్యదర్శి మంచి నీళ్ళ వరప్రసాద్, అనంత వెంకట రెడ్డి కాలనీ శాఖ కార్యదర్శి ధనరాజ్ సహాయ కార్యదర్శి వెంకటేష్, అంతర్ గంగ ఆంజనేయులు, చోలసముద్రం శాఖకార్యదర్శి భీమన్న, మహిళా సమాఖ్య నాయకులు వరలక్ష్మి లత, వెంకటలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టిస్ నవీకరణలో సాంకేతిక ఇబ్బందులను సవరించాలి..

## ఏపీటీఎఫ్ డిమాండ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు రాయల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి శ్రీ బి నరసింహులు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా విద్యాశాఖ ఏడి శ్రీ కృష్ణయ్య కి వినతిపత్రం ద్వారా వివరించారు. ప్రభుత్వం ఆగమేఘాల మీద టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం ప్రొఫైల్ వివరాలను తక్షణమే అప్డేట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అయితే ఇందులో ప్రాథమిక వివరాలు విద్యార్హతలు బదిలీ అంశాలు వివరాలు ఇలా ఐదు రకాలుగా ఉన్నటువంటి అంశాల్లో నవీకరణ చేసే ప్రక్రియలో అనేక లోపాలు తలెత్తాయని ఇవి ఎన్నిసార్లు ఎడిట్ చేసినప్పటికీ తిరిగి అదే వివరాలు పునరావృతం అవుతూ ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బంది పెడుతున్నాయని అయినప్పటికీ తక్షణమే అప్డేట్ చేయాలని విద్యాశాఖ అధికారులు హుకుం జారీ చేస్తున్నారు. అందులో ఉన్న సాంకేతిక ఇబ్బందులను సవరిస్తే తప్ప సజావుగా పూర్తయ్యే పరిస్థితి లేదు కావున వాటిని సవరించాకనే తుదిగాడు విధించాలని ఏపీటీఎఫ్ డిమాండ్ చేసింది. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఉన్నటువంటి షెడ్యూల్ కులాల ఉప కులాల వివరాలు నమోదు చేయమని రెండు రోజుల సమయం కూడా ఇవ్వకుండా గత 15 సంవత్సరాలు నుంచి ఉండే వివరాలను సమర్పిం చమని చెప్పి ఉన్నారు ఇందులో కూడా అనేక ఇబ్బందులు ఉన్నాయి ఆన్లైన్లో ఎక్కడా కూడా ఇదివరకు ఉపకులాల వివరాలు నమోదు చేయబడలేకపోవడం వల్ల ఒక అడ్మిషన్ రిజిస్టర్ లో మాత్రమే ఉండే వివరాలను గత 15 సంవత్సరాల నుండి ఉన్న రికార్డు తీయవలసి ఉంటుంది దీనికి కూడా సమయాన్ని ఇవ్వవలసిన అవసరం ఉందని అదేవిధంగా వేసవి సెలవుల్లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవు ఉత్తర్వులు ఎన్నికల గడిచి ఎనిమిది నెలల్లో పూర్తి అయినప్పటికీ వాటికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయలేదని ఇటీవల స్కూల్ కాంప్లెక్స్ ల పునర్నిర్మాణం ప్రభుత్వం అందులో భాగంగా మారుమూల పాఠశాలలకు సుదూరంగా ఉండేటువంటి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ కేంద్రాలుగా నిర్ణయించడం వల్ల సమావేశాలకు శిక్షణ కార్యక్రమాలకు వెళ్లి రావడం ఇబ్బందికరంగా ఉన్నం దున మండల కేంద్రంలోని ఏర్పాటు చేస్తే బాగుంటుందని పదవ తరగతి నూరు రోజుల యాక్షన్ ప్లాన్ సెలవు రోజుల్లో కూడా కొనసాగు చేయడం అనేది వరానికి ఒకరోజు ఉన్న సెలవును కూడా హరించి వేయడమేనని కుటుంబ బాధ్యతలు ఇతర కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఉన్నటువం టి ఒక రోజు కూడా ఇలా బాధాకరమని కావున సెలవులను మినహాయిం చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప జిల్లా నాయకులు తిప్పేస్వామి సుహేల్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.



# పాడి రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..

## గోకుల్ షెడ్లు ప్రారంభోత్సవంలో వక్తల పిలుపు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధిదే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 15 మినీగోకుల్ షెడ్లు ప్రారంభోత్సవ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అసలేపల్లిలో జరిగిన మినీ గోకుల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మి శంకర్, ఉపాధి హామీ ఏపీఓ రవీంద్ర, కుందుర్పి మండలి చెరువు చైర్మన్ రామమూర్తి నాయుడు, టిడిపి మండల కన్వీనర్ ధనంజయ, సీనియర్ నాయకులు రాఘవేంద్రబాబు, కర్తనపర్తి రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు రాష్ట్రవ్యాప్తంగా పాడి పరిశ్రమ అభివృద్ధి చేయాలని రైతుకుమంచి సేవలు అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మినీగోకుల్ షెడ్లు మంజూరు చేసిందని పది శాతం రైతుపెట్టబడితో ఉపాధి హామీపథకం ద్వారా మంజూరు చేసిన షెడ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి షెడ్లను ప్రారంభించారు. ఉపాధి హామీ ఈసి శర్ఫుద్ వలి, టెక్నికల్ అసిస్టెంట్ పరందమా మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు

## భక్తులకు ఇబ్బందులు లేకుండా పోలీసు చర్యలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో పదవ వార్డు వెంకటేశ్వరుని దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అర్చకులు వేకువజామునే శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం సతీ సమేత వెంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వారం వద్ద కొలువు దీర్చారు. భక్తులు స్వామి దర్శనార్థం నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు తలెత్తకుండా అర్బన్ సీఐ మహానంది పర్యవేక్షణలో ఎస్సై జనార్ధన్ నాయుడు పోలీస్ సిబ్బందితో పటిష్ట చర్యలు చేపట్టారు. విష్ణు స్వరూపుడు వెంకటేశ్వరుని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుంచే పోటెత్తారు. భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వామిని దర్శించుకునేందుకు పోలీసులు క్యూలైన్ల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కార్యనిర్వాహకులు, పెద్ద ఎత్తున బక్తాదులు పాల్గొన్నారు.



# సూర్యదినపత్రిక క్యాలెండర్లు ఆవిష్కరించిన తహశీల్దార్

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసులు డిప్యూటీ తహశీల్దార్ తిప్పేసావు సూర్యదినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వార్తల రూపంలో రాస్తూ ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకెళ్తే వాటి పరిష్కారాన్ని కృషి చేస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వివిధ పంచాయితీల వీఆర్వోలు పాల్గొన్నారు.

# అన్ని పాఠశాలల్లో స్కౌట్ యూనిట్లు ఏర్పాటు చేయాలి

## డీఈఓ ప్రసాద్ బాబు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అన్ని పాఠశాలలోనే స్కౌట్ యూనిట్ ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. స్కౌట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ బొమ్మయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమాపతి డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ ఉమాపతి, డిస్టిక్ ట్రైనింగ్ కమిషనర్ విజయకుమార్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వారు స్కౌట్ జిల్లా కార్యాలయం ఏర్పాటు, జిల్లా లో జరిగిన పి.యం.శ్రీ ఉపాధ్యాయుల శిక్షణ విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పరేడ్లో పాల్గొనే పిల్లలకు వసతి ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలో స్కౌట్ యూనిట్స్ విద్యార్థుల వివరాలు సేకరించి కార్యక్రమాలు నిర్వహిచాలని, జిల్లాలో స్కౌట్ కార్యక్రమల అమలుపై అరా తీసిన ఆయన అన్ని పాఠశాలలో యూనిట్ ఏర్పాటు కృషి చేయాలని తెలి పారు. జిల్లా మరియు రాష్ట్ర రిపబ్లిక్ డే పరేడ్ లో విద్యార్థుల పాల్గొనడం గురించి, జనవరిలో తమిళనాడు రాష్ట్రం తురుచినపల్లిలో జరుగుబోతున్న డైమండ్ జూబ్లీజంభోరి పాల్గోనున్న విద్యార్థుల కృత్యాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రెజరర్ హిమగిరి వరప్రసాద్, డిస్ట్రిక్ట్ ఆర్గనైజషన్ కమీషనర్ గైడ్స్ ఆదిలక్ష్మీ భాయ్, రామాంజినేయులు, చంద్రశేఖర్, కమలాక్షి, ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.

# కిడ్నాప్ కేసులో నలుగురు వ్యక్తులు అరెస్ట్

## - 3.2 తులాల బంగారు, స్కార్పియో స్వాధీనం

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** మహిళా కిడ్నాప్ కేసును తాడిపత్రి రూరల్ పోలీసులు 24 గంటల్లోనే చేదించారు. గురువారం గన్నె వారి పల్లి కాలనీ కి చెందిన రేణుక అనే మహిళను నలుగురు వ్యక్తులకు కిడ్నాప్ చేసి బంగా రాన్ని దోచుకెళ్లారు. ఈ ఘటనకు సంబంధించి శుక్రవారం చుక్కలూరు క్రాస్ వద్ద ఈ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి 3.2 తులాల బంగారు, ఒక స్కార్పియో ని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.





## పాలిటెక్నిక్ విద్యార్థులకు నారా లోకేష్ ప్రశంసలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పాలిటెక్ ఫెస్ట్ 2024-25 పోటీలో ప్రతిభ కనబరిచి మంత్రి నారా లోకేష్ గారి ప్రశంసలు అందుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.కళాశాల నుండి ఎంపికైన రెండు ప్రాజెక్టులు మంత్రి నారా లోకేష్ ను ఆకట్టుకున్నందున ప్రభుత్వం తరఫున ఈ ప్రాజెక్టు ఐడియాలకు ప్రోత్సాహం అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. దివ్యాంగులు మరియు వయోవృద్ధుల కోసం సోలార్ తో నడిచే స్మార్ట్ వీల్ చైర్ ను కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు నరేష్ ,యోగేష్ మరియు మధుసూదన్ తయారు చేసినట్లు తెలిపారు. దీన్ని కుర్చీ గానే కాకుండా బెడ్ మరియు రిక్లైనర్ లాగా కూడా ఉపయోగించుకోవచ్చు. అలాగే ఇందులో పోర్టబుల్ టాయిలెట్ ను కూడా అమర్చారని తెలిపారు. అలాగే కూలీలు తక్కువ శ్రమతో బరువులు మోసే పరికరాన్ని మెకానికల్ విద్యార్థులు ప్రసాద్ , బాలాజీ మరియు యశ్వంత్ తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుల రూపకల్పనకు ముఖ్య కారణమైన కళాశాల లెక్చరర్స్ మరియు ప్రాజెక్టు మెంటర్స్ ఎల్.హర్ష, అలీషా కలాం మరియు షేక్ షబానా లను ఆయన అభినందించారు. అత్యంత ప్రతిభ కనబరిచి విద్యార్థులు గెలుచుకున్న పదివేల రూపాయలు బహుమతిని వారి చేతికి అందజేశారు.

## కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

### సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున డిమాండ్

### మున్సిపల్ కార్యాలయం వద్ద రిలేనిరసన దీక్ష



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పురపాలక సంఘంలోని. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, జీవో నెంబర్ 36 ప్రకారం కనీస వేతనం 21 వేల రూపాయలను ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు.అంతకుముందు ఇంజనీరింగ్ కార్మికులతో కలిసి పాత మున్సిపల్ కార్యాలయం నుంచి కొత్త మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన దీక్షా శిబిరంలో బైఠాయించారు. ఈ సందర్భంగా బి మల్లికార్జున మాట్లాడుతూ, గత సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలకు సంబంధించిన జీవోలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు టీఏ ,డిఏ లను ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి తక్షణమే ఉద్యోగం ఇవ్వాలని, కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఇంజనీరింగ్ విభాగపు కార్మికులకు కనీస వేతనం రూ.21,000 లు మరియు ఇతర సమస్యలన్నింటినీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ పోరాటాన్ని రానున్న రోజుల్లో మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దీక్షా కార్యక్రమానికి పారిశుధ్య కార్మికుల యూనియన్ నాయకులు మల్లేష్, స్వామి, శీన, బొజ్జప్ప తదితరులు తమ మద్దతును తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తిప్పేరుద్ర, రియాజ్, ఇస్మాయిల్, మైలారి, నరసింహులు ,పాలయ్య, సిద్ద లింగ, రాము, తారానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయకపోతే పేదలు ఏం తినాలి?

### అనంత అర్బన్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అర్హులైన పేదలందరికీ రేషన్ బియ్యం సక్రమంగా సరఫరా చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంక్రాంతి కానుక ఇవ్వాలని సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముత్తుజ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి మాట్లాడుతూ అనంతపురం నగరంలో సుమారు 130 పైగా ప్రభుత్వ స్టోర్ లు ఉన్నాయని, ఇవి ఎప్పుడు తెరుస్తారో ఎప్పుడు మూస్తారో, ఎన్ని గంటలు వేస్తారో తెలియక ప్రజలు తెల్లవారుజామున వెళ్లి స్టోర్ దగ్గర క్యూ కట్టి నిలబడుతున్నారని, ప్రభుత్వం ఇచ్చే నాలుగు కేజీల బియ్యం కోసం తాము పోయే దినసరి కూలి పని కూడా వదులుకొని రోజంతా నిలబడాల్సి వస్తుందన్నారు .ప్రతి స్టోర్ 4, 5 రోజులకు మించి వేయడం లేదని, వెంటనే అయిపోయాయని చెబుతున్నారని, ప్రజలకు ఎవరికీ పూర్తిగా రేషన్ బియ్యం అందడం లేదని అన్నారు. దీనివల్ల ప్రజలకు అందాల్సిన బియ్యం పక్క దారిన పడతున్నాయని అనుమానించాల్సి వస్తుందని, అధికారులు నిద్ర పోతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా, సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక రంజాన్ తోఫా లాంటివి ఇస్తామని చెప్పి ఎక్కడ కూడా అమలు చేయలేదని, మరో రెండు రోజుల్లో సంక్రాంతి వస్తున్న సందర్భంగా సంక్రాంతి కానుక ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇంటి దగ్గరికి నిత్యవసర వస్తువులు సరఫరా చేసే వాహనాలను, తొలగించారని దీనిపైన ప్రభుత్వం పునరాలోచించాలని



కోరారు. అదే రకంగా స్టోర్ లో కేవలం బియ్యం మాత్రమే కాకుండా పంచదార, పామాయిల్, కంది బేడలు, లాంటి అన్ని రకాల సరుకులు అందించాలని, బయట మార్కెట్లో రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర ధరలు కొనలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారాని అన్నారు. అదే రకంగా శ్రీ శ్రీనగర్, మహదేవ్ నగర్, గణే నాయక్ కాలనీ, కొడిమి పంచాయతీలోని ఆటో కాలనీ, జ్యోతి బసు కాలనీ, ప్రజా చైతన్య కాలనీలకు, కక్కల పల్లి పంచాయతీ పరిధిలో ప్రజాశక్తి నగర్ లకు స్టోర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. సిపిఎం ధర్నా వద్దకు వచ్చిన అధికారులు తక్షణమే అన్ని స్టోర్ల దగ్గర బోర్డులు ఏర్పాటు చేస్తామని, తనిఖీలు చేపడతామని, అవసరమైన చోట కొత్త స్టోర్లు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్,గోపాల్, వలి,మసూద్,ఇర్ఫాన్, బుల్లె రాజు, ఎన్టీఆర్ శ్రీనివాసులు,వెంకటేశు, జీవ, నాయకులు నూరుల్లా, నల్లప్ప, శంకర, ప్రసాదు, రాఘవ, శంషాద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### అనంత కలెక్టరేట్ ఎదుట ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ

### సిపిఐ ఆధ్వర్యంలో వేలమంది లబ్ధిదారులతో సంగమేశ్వర సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ దరఖాస్తులను ఆన్ లైన్ చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పేర్కొన్నారు. ఇంటి స్థలాలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు శుక్రవారం స్థానిక సంగమేశ్వర సర్కిల్ నుండి నిరుపేద లబ్ధిదారులతో ర్యాలీ గా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూపేదలకు అందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్, మండల స్థాయిలో ఎమ్మార్వో కార్యాలయాల్లో అర్జీలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు, నిర్మాణానికి నాలుగు లక్షల ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్న ఇంటి పేదోళ్ల ఇంటి పట్టాల విషయాలపై ఎటువంటి చర్చ జరగడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు 6 కోట్లు వస్తాయి పరిశ్రమలు, రోడ్లు, ఫ్లై ఓవర్లు, తీసుకొస్తామని చెప్తున్నాడన్నారు. వైకుంఠ ఏకాదశి రోజు ప్రజలంతా పుణ్యం వస్తుందని దేవాలయాల్లో కూర్చుంటే పేదోడి ఇంటి కోసం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాల్లో కూర్చోడం



జరుగుతోందన్నారు. నగరాల్లో గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు ఇంటి పట్టాలతో పాటు ఇండ్ల నిర్మాణం కోసం పోరాడిన పార్టీ ఏకైక సిపిఐ పార్టీ అని గర్వంగా చెప్పుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ వద్ద కలెక్టర్లకు దరఖాస్తులు ఇవ్వడమే కాకుండా అనంతరం వారు ఇచ్చిన జా బితాలను తీసుకొని ఎమ్మార్వో కి అందజేసే కార్యక్రమంలో నాయకులతో పాటు ప్రజలు పాల్గొనాలన్నారు. ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు పోరాడుతామన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి, కేశవ రెడ్డి, రామకృష్ణ,నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శులు రమణ, అలిపిర,జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, పద్మావతమ్మ తలారి నారాయణస్వామి, సంతోష్ కుమార్, రాజేష్, చిరంజీవి, పెద్దయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్ళయ స్వామి, ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుర్గేష్,హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, నగర కార్యవర్గ సభ్యులు సుందర్రాజు, మునాఫ్,జానకి,నారాయణస్వామి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు నగర అధ్యక్ష కార్యదర్శులు ఖజా మొహుద్దీన్, చాంద్ బాషా, రాప్తాడు సింగనమల అనంతపురం లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి

### దోమల ద్వారా ప్రబలే వ్యాధులను అరికట్టాలి

### మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:**

ప్రతి శుక్రవారం విధిగా ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని అప్పుడే దోమ కాటు వల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధులను అరికట్టవచ్చని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. రాయదుర్గం అర్బన్ పరిధిలో 11 వ వార్డు, వడ్డే ఏరియాలో స్వచ్చ రాయదుర్గం, స్వస్త రాయదుర్గం లో భాగంగా దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయుట మరియు దోమకాటు ద్వారా సంభవించే వ్యాధులు మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వంటి వ్యాదులు రాకుండా కాపాడు కోవాలంటూ అవగాహన కల్పించారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని, డ్రై డే పాటించు విధానమును తెలిపారు. ఇంటిలోపల, బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గ్రుడ్లు పెడుతాయని , దోమ గుడ్ల నుండి లార్వా , లార్వా నుండి దోమగా మారుటకు 8 రోజుల సమయం పడుతుంది, కావున లార్వా దోమగా మారక ముందే 7వ రోజున నీరు నిల్వ ఉంచిన నీటి తొట్టెలు, డ్రమ్ములు మొదలైన వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయపీచుతో బాగా శుభ్రపరచి, గంట సేపు అరబెట్టిన తర్వాత నీటిని నింపుకోవాలని తెలిపారు.



అలాగే ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని , బహిరంగ మల విసర్జన చేయరాదని సూచించారు. ఆడపిల్ల అయిన , మగ పిల్లవాడు అయిన ప్రతి ఒక్కరూ ఒకటే అని లింగ వివక్షత చూప కూడదని అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య బోధకుడు కే.ఎల్. నారాయణ, హెల్త్ సూపర్ వైజర్ శాంత కుమారి , ఆరోగ్య కార్యదర్శులు ప్రమీల, సరోజ, నళిని ,శోభ, ఆశా వర్కర్ లు శ్రీ లత, పద్మావతి, యశోద, భాగ్యమ్మ, అంజీనమ్మ, విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ప్లాట్ కొనుగోలుదారులు జాగ్రత్త పడండి

### – సుంకర పెద్దిరాజు

తాడిపత్రి మేజర్ న్యూస్: ప్లాట్ కొనుగోలుదారులు జాగ్రత్త పడండి అంటూ సుంకర పెద్దిరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం కోమలి గ్రామంలో వేసిన లేఔట్లపై ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. తాడిపత్రి మండల పరిధిలోనికోమలి గ్రామంలో పాత సర్వేనెంబర్ :(1) 197-%ూ%,: 229, ఒక ఎకరా 68 సెంట్లు పాత సర్వేనెంబర్:(2)157 , %అశీ=%1328, ఒక ఎకరా, 43 సెంట్లు1329, ఒక ఎకరా 96 సెంట్లు1330, ఒక ఎకరా 43 సెంట్లు గల విస్తీర్ణంలో ముగ్గురు వ్యక్తులు అక్రమ లేఔట్ వేసి పంచాయతీ అప్రూవల్ తీసుకోకుండా గ్రామపంచాయతీ నిధులకు గండి కొడుతున్నారు అంటూ ఆయన వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే నెంబర్లలో వేసిన ప్లాట్లు కొంతమందికి సెంటు 50వేల రూపాయలు చొప్పున అమ్ముతున్నారు.గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ కు 10% భూమిని కేటాయించాలి, అలాగే 10% చలానా డబ్బులు కూడా పంచాయతీ అప్రూవల్ కోసంకి కట్టాల్సి ఉంటుంది ఇవేవీ చెల్లించకుండా ఇష్టానుసారంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు.కాబట్టి మీరు అక్కడ ప్లాట్లు కొన్న ఉపయోగం ఉండదు. అలాగే ఈ ప్లాట్ లపై బ్యాంకర్స్ లోన్స్ సౌకర్యం కనిపిస్తున్నట్లు తెలిసిందని, వారు కూడా జాగ్రత్త పడాలని ఆయన హెచ్చరిక చేశారు.

## ఘనంగా షేక్ ఫాతిమా జయంతి

### మైనార్టీ యువ నాయకులు బి ఎం నాదల్




రాయదుర్గం, మేజర్ న్యూస్ పట్టణంలోని ఆధునిక భారత తొలి ముస్లిం ఉపాధ్యాయులు షేక్ ఫాతిమా జనవరి 10 న జయంతి సందర్భంగా ఘనంగా మైనారిటీ యువ నాయకులు బిఎం నాదల్ ఆయన కార్యాలయం వద్ద నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుమారు 170 ఏండ్ల క్రితమే బడుగు, బలహీన వర్గాలకు, ప్రత్యేకంగా మహిళలకు విద్యా చాలా అవసరం గా భావించి ఆ దశగా ఉద్యమించిన మహాత్మా జ్యోతిబాపూలే, శ్రీమతి సావిత్రిబాయి పూలే దంపతులతో కలిసి సామాజిక సేవకు నడుం గట్టిన మహనీయురాలు షేక్ ఫాతిమా అని తెలిపారు. పూలే దంపతులకు షేక్ ఫాతిమా ఆశ్రయమిచ్చి ఆదుకోవడం జరిగిందని అన్నారు. షేక్ ఫాతిమా కూడా లౌకిక విద్యను నేర్చుకొని సావిత్రిబాయి తో కలిసి విద్య బోధన చేసిన తొలి ముస్లిం ఉపాధ్యాయురాలుగా భారత ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. మైనారిటీల పేదరిక నిర్మూలన ఒక విద్యా ద్వారా మాత్రమే జరుగుతుందని బి ఎం నాదల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఆర్ చౌదరి పలువురు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

### – సిపిఐ నాయకులు డిమాండ్




హిందూపురం మేజర్ న్యూస్:– స్థానిక పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం తాలూకా కార్యదర్శి కని శెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరయ్య కు వినతిపత్రం అందించడం జరిగింది. గత సంవత్సరం నుండి పేదలు వేసుకున్నటువంటి గుడిసెల కు ప్రభుత్వ అధికారులు స్పందించి పట్టాలు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజా,ఏ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, సిపిఐ కార్యవర్గ సభ్యులు బాబు,రవికుమార్, మారుతి రెడ్డి, చలపతి, కమల్,లక్ష్మీనారాయణ, సాబీరా, ముంతాజ్, నౌషాద్, లింగప్ప, చాంద్ బాషా, శివ తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా జరిగిన మండల సర్వసభ్య సమావేశం

పామిడి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండలసర్వసభ్య సమావేశాన్ని శు క్రవారం ఎంపీపీ మురళిమోహన రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ రీ సర్వేలో భూ సమస్యలపై వచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు, అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేజోష్ణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి ఉపాధి పనులకు జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు కల్పిస్తామని తెలిపారు.మండల వ్యాప్తంగా త్రాగునీటి సమస్యలు ఏర్పడుకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని సంబంధించిన అధికారులకు, సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈసంవత్సర మంతటా శాస్విత అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా నిర్వహించాలన్నారు.



సమావేశం సాఫీగా జరిగినది. ఈకార్యక్రమంలో యంఇఓ, ట్రాన్స్ కో ఎఇ, హౌసింగ్ ఎఇ, ఎంపిఓ, అటవీశాఖ,సచివాలయాల కార్యదర్శు లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్పంచులు,వైస్ ఎంపిపీలు, యంపిటిసి, పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవం

పామిడి . మేజర్ న్యూస్ మండలకేంద్రమైన పామిడి పట్టణంలోని తగ్గుదేవాలయంలో వెలిసిన శ్రీఅనంత గజ గరుడ లక్ష్మీ నారాయణ స్వామి వారి వైకుంఠ ఏకాదశి ఉత్సవం శుక్రవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అభిషేకాలు అర్చనలు అనంతరం మూలవిరాట్ స్వామి వారిని గంధంతో, వివిధ పుష్ప మాలలతో అలంకరించారు. విష్ణు సహస్ర నామ పారాయణం గావించారు.శ్రీదేవి, భూదేవి సహిత స్వామి వారి ఉత్సవ విగ్రహాలను సుఘంద పుష్పాలతో అలంకరించి ప్రాకరోత్సవం గావించి ఉత్తర ద్వార ప్రవేశం కల్పించారు.వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించారు.దేవాలయాన్ని పూల మాలలతో కనుల పండువగా అలంకరించారు. స్వామి దర్శనార్థం వరుసక్రమంలో వచ్చి భక్తాదులు దేవున్ని దర్శించుకున్నారు.దర్శించుకున్నవారిలో ప్రముఖులు పామిడి సిఐ.యుగంధర్, యంపిడిఓ తేజోష్ణ, పంచాయతి కార్యదర్శి గోపాల్, ఆలయ కమిటీ చైర్మన్ కె.సాయిప్రకాష్,టిడిపి నాయకులు బొల్లుశ్రీనివాస రెడ్డి, ప్రభాకర చౌదరి, ఆలయాల సేవకుడు, రచయిత



కె. నారాయణమూర్తి, విష్ణు సహస్ర నామ పారాయణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.ప్రధాన పురోహితులు విశ్వనాథశర్మ వేద మంత్రాలతో పూజలు నిర్వహించారు.వేలాదిమంది భక్తాదులు పాల్గొని ముడుపులు చెల్లించి, దేవదేవుని దర్శించుకుని తన్మయం చెందారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలి

### – తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ధర్నా

రాయదుర్గం,మేజర్ న్యూస్: అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి , నిర్మాణం కోసం రూ. 5లక్షలు ఇవ్వాలని సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఇంటి స్థలాలివ్వాలని కోరుతూ శు క్రవారం సీపీఐ ఆధ్వర్యంలోధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వము ఇంటి స్థలాలు లేనివారికి పట్టణంలో ఒక సెంటు , గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్ల స్థలం ఇచ్చి , గృహ నిర్మాణం కోసం రూ.1.80 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఆ సెంటు స్థలము, ఆ డబ్బు ఎటూ సరిపోక లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకోలేక పోయారన్నారు. కావున ప్రస్తుత కూటమి ప్రభుత్వమైన అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెలో మూడు సెంట్లు, అదేవిధంగా గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించారు. గతంలో వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్ష 30 వేల ఇంటి నిర్మాణాలు చేపట్టామని గొప్పలు చెప్పినా... వాస్తవానికి 30 వేల ఇళ్లు కూడా ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. గత పాలక ప్రభుత్వ లోపం వల్ల అర్హులైన నిరుపేదలు అద్దె ఇళ్లల్లో , గుడిసెల్లో జీవనం



సాగిస్తున్నారు. ప్రస్తుత అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు రెండు సెంట్లుస్థలాలు ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. కావున చెప్పిన మాట ప్రకారం ఇంటి స్థలాలు ఇచ్చి , గృహ నిర్మాణానికి కావలసిన సామాగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, సీపీఐ మండల కార్యదర్శి దుర్గన్న , నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,సీపీఐ నాయకులు డి మారెన్న, గంగారాం , వెంకటేశులు ,షేక్ పీరా ,తేజ , మాంతేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు..

మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల సరిహద్దు ప్రాంతమైన కృష్ణాపురంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ పర్వదినాన స్వామివారిని దర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి తెల్లవారు జాము ఐదు గంటల నుండి స్వామివారి దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తాదులు తరలి వచ్చారు ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఉత్తర ద్వారం నుండి ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారి దర్శనం కలిగించారు అనంతరం భక్తులకు ప్రసాద వినియోగం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వై పి వెంకటపతి,సెక్రటరీ కస్తూరి రంగాచారి,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోంది

## – కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి



గోరంట్ల, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది అనికేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం పాలసముద్రంలో నాసిన్ వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమిలో 74వ ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్) పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. ఆయనతో పాటు ఐఆర్ఎస్ అధికారి ఓఎస్‌హచ్ అల్కేష్ ఉత్తమ్, ఐపీఎస్ నీరజ్ మిశ్రా, కలెక్టర్ చేతన్, ఎస్పీలు రత్న, రవీంద్ర గుప్తా పాల్గొన్నారు. మొదటిసారిగా నాసిన్ అకాడమీకి వచ్చిన మంత్రి పరేడ్ ను పరిశీలించి, ట్రైనీ ఐపీఎస్ ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ట్రైనీ ఆఫీసర్లకు బంగారు పథకాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలోనడుస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాలు ప్రవేశపెట్టి పేద బలహీనవర్గాల యువతి యువకులకు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తుందన్నారు. 2047 నాటికి వికసిత భారత్ ద్వారా భారతదేశ దిశా దశ నిర్దేశాన్ని మార్చడమే ముఖ్య ఉద్దేశమని పంకజ్ చౌదరి తెలిపారు. ఈ 74వ బ్యాచ్ ద్వారా ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ ద్వారా బయటికి వచ్చే ఆఫీసర్లు దేశంలోని నలుమూలల వారి సేవలను అందించడంలో పరిపూర్ణులు అవుతారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలోని ఫిర్యాదుకు స్పందన



నార్పల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా వేదికలో నార్పల మండల టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ప్రజా సమస్యలపై ఫిర్యాదు అందించారు.నార్పల మండల కేంద్రంలో రైతులకు నీటి కొరత ఉందని చెన్నంపల్లి చెరువు ద్వారా దిగువ చెరువు అయినా తుమ్మలకుంటకు నీటిని విడుదల చేయాలని ఫిర్యాదు అందించారు. రైతులకు నీటి కొరత లేకుండా ఆదుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించడంతో చెన్నంపల్లి చెరువును, తుమ్మలకుంటను రైతులతో కలిసి పరిశీలించినట్లు ఆయన తెలియజేశారు.

# ఎస్టియు క్యాలెండర్, డైరీలు ఆవిష్కరించిన ఎంఈఓ




నల్లమాడ, మేజర్ న్యూస్ : ఎస్టియు ఉపాధ్యాయ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, జీవో అనుబంధ పుస్తకం ను మండల విద్యాశాఖ అధికారి కే.వేమ నారాయణ, ఎస్టియు ఉపాధ్యాయ సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ ఆవిష్కరించారు. ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ మెమో నెంబర్ 57 ప్రకారం వెంటనే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సమస్య లను పరిష్కరించుటకు పోరాడటంలో ఎస్టియు ఉపాధ్యాయ సంఘం ఎప్పుడు ముందుంటుందన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్ర మాల భారం తగ్గిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. టి ఐ ఎస్ నమోదు కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సాంకేతిక పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డిఏ బకాయిలను సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆదినారాయణ,ప్రకాష్ ఉపాధ్యాయులు ఖలీల్ భాష, అనిల్ కుమార్ నాయక్, షాజాద్ భాష, రామప్ప, ఉపాధ్యాయులు, ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై రిలే దీక్షలు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు రమేష్ ఆధ్వర్యంలో ఈ దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పైపల్లి గంగాధర్ మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టామన్నారు. కార్మికులకు గతంలో 17 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత ఏడు నెలలుగా ప్రభుత్వానికి విన్నవిస్తూనే ఉన్నామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించలేదని దీంతో రిలే దీక్షలు చేస్తున్నామన్నారు. మరణించిన కార్మికులకు రెండు లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ప్రమాదవశాస్తూ మృతి చెందిన వారికి ఏడు లక్షలు ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు కు పెంచాలని, పెండింగ్ లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని, పదవి విరమణ సందర్భంగా 75000 ఇవ్వాలని, జీవో 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు 26000 వేదనం




ఇవ్వాలని, పారిశుద్ధ కార్మికులకు అవసరమైన చెప్పులు, నూనె, సబ్బులు, గ్లౌజులు తదితర పరికరాలు పనిముట్లు అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే దశలవారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు రమేష్, భాష, నాయకులు రామయ్య, నరసింహులు, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో 24 గంటల్లో నిందితుల అరెస్ట్

హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని పూలకుంట సమీపంలో రెండు రోజుల క్రితం హిందూపురం పట్టణం ముదిరెడ్డిపల్లికి చెందిన చీరల వ్యాపారి నారాయణరెడ్డి హత్యాయత్నం కేసును మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని 24గంటల గడవకముందే పోలీసులు చేదించారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లో ఒక సురకత్తి 63 వేల నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు విలేకరుల సమావేశంలో డిఎస్పి వెంకటేశ్వర్లు వెల్లడించారు.ఈసందర్భంగా హిందూపురం రూరల్ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో సిఐలు రాజగోపాల్ నాయుడు,ఆంజనేయులు, జనార్ధన్, అబ్దుల్ కరీం, ఎస్సై మున్నీర్అహ్మద్ లతోకలిసి డీఎస్పీ వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం ముదిరెడ్డి పల్లి కి చెందిన చీరల పాలిష్ వ్యాపారి బాలాజీ వద్ద నారాయణ రెడ్డి అనే వ్యక్తి వాహన డ్రైవర్ గా పని చేస్తుండేవాడని డిఎస్పీ తెలిపారు.అయితే నారాయణరెడ్డి అతని వద్ద పని వదిలేసి సొంతంగా చీరల పాలిష్ వ్యాపారం చేస్తుండే వాడన్నారు. అంతేకాక బాలాజీ కస్టమర్లను నారాయణరెడ్డి సంప్రదించి వ్యాపారం చేయడంతో బాలాజీ వ్యాపారం నష్టాల్లోకి చేరుకోవడం ఆపై జీఎస్టీ పై కేసు నమోదు కావడంతో తీవ్రంగా నష్టపోయారు.దీంతో నారాయణరెడ్డివల్ల తాను తీవ్రంగా నష్టపోయానని భావించిన బాలాజీ ఆయనపై కక్ష కట్టి ఆయన్ని చంపడానికి కర్ణాటక గౌరీ బిదనూరు కు చెందిన కిరాయి ముఠాను కలిసి ఐదు లక్షల రూపాయలకు నారాయణరెడ్డి ని హత్య చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. హిందూపురం మండలం పూలకుంట ప్రధాన రహదారిలో యలహంక నుండి బొలెరో వాహనంలో వస్తున్న



నారాయణరెడ్డి కి తెలిసిన వ్యక్తితో ఫోన్ చేయించి పార్టీ చేసుకుందామని మద్యం తీసుకురావాలని 500 రూపాయలు ఫోన్ పే చేసి మద్యం తెప్పించి అందరూ కలసి మద్యం సేవించిన తర్వాత నారాయణరెడ్డి పై కత్తితో దాడి చేసి చనిపోయాడని అక్కడ నుంచి పరారైనట్లు తెలిపారు.సమీపవాసులు బాధితున్ని చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించినట్లు ప్రస్తుతం బెంగళూరు బాప్టిస్ట ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని స్పెషల్ పోలీస్ టీంలతో గాలింపు చర్యలు చేపట్టి నలుగురు నిందితులు దాసరి బాలకృష్ణ (38) ముదిరెడ్డిపల్లి హిందూపురం వాసి , పటాన్ పక్రుద్దీన్( 25) శాంతినగర్ హిందూపురం వాసి, ముబారక్ (32) గౌరీబిదనూర్ కర్ణాటక రాష్ట్రం వాసి, మహమ్మద్ ఫరూక్ ( 23) గౌరీబిదనూర్ కర్ణాటక రాష్ట్రం వాసి లను అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ,మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం

## – కూటమి ప్రభుత్వ సహకారంతో మర్రిమాకులపల్లె వాసుల సమస్య పరిష్కారం: మంత్రి సత్యకుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు

తాడిమర్రి మేజర్ న్యూస్ తాడిమర్రి మండలంలో మర్రిమాకులపల్లి లో శుక్రవారం నాడు ఎస్సీ కాలనీవాసులు, ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.గత ఎన్నికల సమయంలో, చిత్రావతి జలాశయం నిర్మాణంతో తమ ఇళ్ళు కోల్పోయిన మర్రిమాకులపల్లె వాసులు, వైసీపీ ప్రభుత్వం వారి సమస్యను పట్టించుకోకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ఒక్కో లబ్ధిదారునికి రూ. 10 లక్షల చొప్పున పరిహారం కింద డబ్బులు ప్రభుత్వం జమచేసింది.

ఈ పరిణామంపై ఎస్సీ కాలనీవాసులు ముఖ్యంగా మంత్రి



సత్యకుమార్ యాదవ్ యొక్క సహకారాన్ని గుర్తించి, వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామనాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు చింతల వన్నూర్ రెడ్డి పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ శ్రమదానం..

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం నందు మాజీ ఎమ్మెల్సీ షేక్ మొహమ్మద్ ఇక్బాల్ ఎంజీఎం మైదానంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైదానంలో పిచ్చి మొక్కలు, ముళ్ళ కంపలు, తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మరియు రహమత్, కార్తీక్, బాబా, షరీఫ్, రాజు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.





# వడ్డిపేటలో చేతిబోరు ఏర్పాటు

## – మనోహర్‌ను సన్మానించిన కాలనీవాసులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: స్థానిక వడ్డిపేటలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి శుక్రవారం ప్రభుత్వ నిధులతో చేతి బోరు వేయడానికి కృషి చేశా రంటూ కాలనీ వాసులు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహరను సత్కరించారు. స్థానిక వడ్డీపేటలో సుమారు 2000 జనాభా నివసిస్తున్నారు. ఈ ప్రాంతం గ్రామ శివారు లో మిట్టపై ఉండడం తో పంచాయతీ వారు సరఫరా చేసి తాగు నీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే వారిని, దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొని ఉండేది. వేసవిలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండేది అన్నారు. రాము ఎదుర్కొంటున్న సమస్యను మనోహర్ దృష్టికి తెగ ఆయన ఎంతో కృషిచేసి, తమ పరిస్థితిని పరిటాల శ్రీరామ్ దృష్టికి అధికారులు దృష్టికి తెచ్చి యుద్ధ ప్రాతిపదికన చేతిబోరు వేయించారని, భవిష్యత్తులో వాటికి మోటారు అమర్చి నీటి సరఫరా సక్రమంగా అందడానికి చర్యలు చేపట్టారని కాలనీవాసులు తెలిపారు. బోరులో సమృద్ధిగా నీరు లభించడంతో తమ కష్టాలు తీరాయి అం టూ దీనికి మనోహర్ ఎంతో కృషి చేశా రంటూ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ఘన సన్మానం నిర్వహిం చారు.

# సీనియర్ నాయకుడు నారాయణస్వామికి పుత్రవియోగం

## – మానసిక స్థితి సరిగా లేక ఆయన కుమారుడు ఆత్మహత్య



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కంటగాని నారాయణస్వామి ఏకైక కుమారుడు కే శివప్రసాద్ మానసిక స్థితి సరిలేక శుక్రవారం తెల్లవారు జామున వారి ఇంటి సమీపంలో పశువుల పాకలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. బాధితులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు శివప్రసాద్ తండ్రికి వ్యవసాయం లోనూ, కుటుంబ వ్యవహారాలలోనూ తోడుగా ఉండేవాడని గత కొద్ది రోజులుగా మానసిక పరిస్థితి సరిగా లేక చుట్టు ప్రక్కల వారితో తాను త్వరలో సజీవ సమాధి అయి దేవుని వద్దకు చేరుకుంటానని తెలిపే వాడన్నారు. అతని మానసిక స్థితి సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు చికిత్సలు చేయిం చారు. ఇటువంటి అఘాయిత్యానికి పాల్పడతారని అనుమానంతో ఎల్లవేళలా జాగ్రత్తగా చూసుకునే వారన్నారు. గురువారం రాత్రి ఇంటి ఆవరణలో నిద్రించాడని శుక్రవారం తెల్లవారుజామున పశువుల పాకలో ఉరివేసుకొని మృతి చెందారన్నారు. తెల్లవారిన అనంతరం శివప్రసాద్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు పరిసరాల్లో వాకాపు చేశారని, పశువుల పాకలో ఉరి వేసుకుని ఉండడాన్ని గమనించి దిగ్భ్రాంతికి గురి అయ్యారు అన్నారు. చికిత్స నిమిత్తం తరలించడానికి ప్రయత్నించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారన్నారు. సమాచారం అందుకున్న పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు, బంధువులు స్నేహితులు సంఘటనా స్థలాన్ని చేరుకొని నారాయణస్వామిని ఓదార్చారు. మృతునికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లు జెసిబిని పట్టుకున్న పోలీసులు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను ఒక జెసిపిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు శింగనమల ఎస్సై విజయ్ కుమార్ తెలియజేశారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు శింగనమల మండలంలోని రాచేపల్లి గ్రామం వద్ద నది పరివాహక ప్రాంతం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను వాటికి ఇసుకను లోడు చేస్తున్న ఒక జెసిబిని పట్టుకొని శింగనమల పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆయన తెలియజేశారు. శింగనమల మండలంలో ఎవరు కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలి వెళుతుంటే రైతులు కానీ ప్రజలు కానీ శింగనమల పోలీసుల దృష్టికి తీసుకరావాలని ఆయన కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలియజేశారు.



# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## – జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరగనున్న 76 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలకు సంబంధించి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేదిక ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడం, ఆహుతులకు ఎలాంటి ఇబ్బందు లేకుండా త్రాగునీటి వసతి తదితర అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు సంక్షిప్తంగా ఈనెల 17 న జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారికి సమర్పించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై శకటాల రూపంలో ఏర్పాటు చేయాలని, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా పోలీసు అధికారి ఆధ్వర్యంలో యధావిధిగా కార్యక్రమాల నిర్వహణతో పాటు కట్టుదిట్టమైన భద్రత చర్యలు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వాతంత్ర సమరయోధులు, ప్రజా ప్రతినిధులు, ఇతర అతిథులకు సంబంధించి సిట్టింగ్ అరేంజ్మెంట్స్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేశభక్తి గీతాలతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రెవెన్యూ,విద్యుత్తు, మునిసిపల్, పోలీసు, సంక్షేమ శాఖలు, విపత్తు అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య, పౌర సరఫరా తదితర శాఖ అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో.. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా ఎస్పీ రత్న, డిఆర్ఓ విజయ సారథి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, జిల్లాలోని అన్ని శాఖలు హెచ్ఓడి లు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకల్లో మేయర్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని పలు దేవాలయాలలో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి వేడుకలలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య తో కలసి పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయం వద్ద భక్తుల రద్దీ నేపథ్యంలో చేపట్టిన చర్యల గురించి పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆయనను ఆత్మీయంగా పలకరించారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి ఆయనతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారు ఒకరిని ఒకరు అభివాదం చేసుకోవడ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మేయర్ వెంట కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,శ్రీనివాసులు, నాయకులు సుబ్బయ్య,కాకర్ల శీనా,కృష్ణా , గౌరీ పాల్గొన్నారు.

# మినీ గోకుల షెడ్లను ప్రారంభించిన అధికారులు

## – షెడ్లు సద్వినియోగం చేసుకోవాలి..గుత్తా

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా పలు గ్రామ పంచాయతీలలో శుక్రవారం పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మంజూరైన మినీ గోకులాలు, పశువుల షెడ్లు ,గొర్రెల షెడ్లను ప్రారంభించినట్లు ఎంపీపీ యోగేశ్వరి,తహశీల్దార్ బ్రహ్మయ్య,ఎంపీడీఓ నిర్మలా కుమారి, ఈఓపిఆర్డీ వెంకట లక్ష్మమ్మ,ఏపీఓ శ్రీదేవి తెలియజేశారు. మండలంలోని నాయనవారిపల్లి గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ పశువుల షెడ్డును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక పాడి,పంట రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా మినీ గోకులాలు,పశువుల షెడ్లు, గొర్రెల షెడ్లను మంజూరు చేయడం సంతోషకరమని తెలియజేశారు. షెడ్లు మంజూరైన ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు,పలువురు అధికారులు పాల్గొనడం జరిగింది.



# ఆరవ తరగతి నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఏర్పాటు పూర్తి




లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని నవోదయ పాఠశాల ఆరవ తరగతి ప్రవేశ పరీక్షా తేదీ 18.1.2025న ఉదయం 11:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు జరుగుతుందని, ఈ పరీక్ష నిమిత్తం ఉమ్మడిజిల్లాల వ్యాప్తంగా 7987మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 34 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల అడ్మిట్ కార్డు, కింద తెలిపిన వెబ్సైట్ నుండి పొందవచ్చున్నారు. లేదా జవహర్ నవోదయ విద్యాలయ లేపాక్షి కార్యాలయం నుండి కూడా పొందవచ్చునన్నారు. విద్యార్థులు అందరూ పరీక్ష రోజున ఉదయం 10:30 నిమిషాలకు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో హాజరు కావాల్సి ఉంటుందని, ఎలాంటి సందేశాలు ఉన్న సందేహాలు ఉన్న 95732874380 ను సంప్రదించాలన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్ఎవిఓడిఎవైఎ.జిఓవి.ఐఎన్ ఈ వెబ్సైట్ నందు సంప్రదించాలన్నారు.

# అశోక్ నగర్ సత్యనారాయణ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు...

## – ఉత్తర ద్వార దర్శనం కల్పించిన ఆలయ కమిటీ సభ్యులు

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం అశోక్ నగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఫణి రాజ్ ఆధ్వర్యంలో ఉత్తర ద్వారా దర్శనం అందరికీ సజావుగా జరిగే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా తులాభారం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలే కమిటీ సభ్యులు వెంకటకృష్ణారెడ్డి, గోపాలం కిషోర్, బయన్నగారి బద్రీనాథ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీ ఐక్యవేదిక నియోజకవర్గ అధ్యక్షులుగా వాసిమ్ బేగ్.



మడకశిర,, మేజర్ న్యూస్ : మైనార్టీ ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులుగా వాసిమ్ బేగ్ ను నియమించినట్లు మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వాసిమ్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడతానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి మైనార్టీల అభ్యున్నతికి పాటుపడతానన్నారు.మైనార్టీలు ఎదుర్కొనే ప్రతి సమస్యలోనూ వారికి మార్గదర్శకుడిగా ముందుండి నడిపిస్తానని నియోజకవర్గం%శీ% లో మైనార్టీ ఐక్యవేదిక సంస్థ అభివృద్ధికి పాటుపడతన్నానారు.ఎంతో నమ్మకంతో నన్ను నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ కి,రాష్ట్ర స్పోక్ పర్సన్ ఖలీల్ సయ్యద్,సత్యసాయి జిల్లా అధ్యక్షులు గౌస్ కు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవాన్ని నేడు కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి సి సుభాషిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వడ్డెర ప్రజానీకమందరు తప్పక విచ్చేసి జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - కాంగ్రెస్ పార్టీ ప్రసాద్ రెడ్డి




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : తిరుపతిలో జరిగిన దుర్ఘటన లో గాయపడిన వారందరికీ ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలను అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ కోసం తిరుపతి తిరుమల దేవస్థానం సభ్యులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వల్ల 6 మంది ప్రాణాలు కోల్పోయారని ఇది అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భక్తుల రద్దీదృష్ట్యా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు రెవిన్యూ భవన్లో వడ్డే ఓబన్న జయంతి మహోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు వడ్డే ఓబన్న జయంతి మహోత్సవాన్ని నేడు కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి సి సుభాషిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వడ్డెర ప్రజానీకమందరు తప్పక విచ్చేసి జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఏపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని మర్యాదపూర్వకంగా తిరుపతిలో శుక్రవారం హిందూపురం వైసీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గుప్తనిధి తవ్వకాలపై స్టేషన్లో ఫిర్యాదు

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని హుల్లెకెర గ్రామం సమీపాన కొండపై వెలసిన గుడ్డద రంగనాథ స్వామి దేవాలయంలో భైరప్ప దేవునికి సంబంధించిన శిలా విగ్రహాలను గుర్తుతెలియని దుండగులు గురువారం రాత్రి గుప్తనిధి కోసం తవ్వకాలు జరిపినట్లు గ్రామస్తులు అగళి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కొండపైన రాత్రిపూట ఎవరు ఉండరని భావించి భైరప్ప దేవుని రాతి విగ్రహాలను పెకిలించి గుంతలు త్రవ్వి వదిలేశారు. ఈ దేవస్థానం పురాతనమైన దేవస్థానమని వక్కలిగ కులంలోని కొగ్గేనరు గుడికట్టుకు చెందిన ఆరాధ్య దైవం అని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అగళి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దేవస్థానం పరిసరాల చుట్టూ పరిశీలించారు. పురాతన ఆలయాలను గుప్తనిధి పేరిట ధ్వంసం చేస్తున్న మండలంలోని గుప్తనిధి గ్యాంగులపై గ్రామస్తులతో ఆరా తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని త్వరలోనే పట్టుకొని అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు





## శాస్త్రీయత సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### - జీవివి రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం.గేయానంద్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని జెవివి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్ పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం "సైన్సు-చెకుముకి ఉపాధ్యాయ మిత్రులతో సమాలోచన" అనే అంశంపై అనంతపురం నగరం , రూరల్ ప్రాంతం పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయు లతో సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహించే పరీక్షలు తర్వాత అంతస్థాయిలో ఎక్కువ మంది విద్యార్థులతో పరీక్షలు నిర్వహించేది జన విజ్ఞాన వేదిక అని ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యా ప్తంగా నాలుగు లక్షలకు పైగా విద్యార్థులు చెకుముకి సంబరాలు పేరుతో జెవివి నిర్వహించే టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటున్నారని అది మీ అందరి సహకారంతోనే సాధ్యమవుతుందని అన్నారు.ప్రపంచ దేశాలు సైన్స్ ని అభివృద్ధి చేస్తూ అద్భుత ఫలితాలను అందుకుం టున్నాయని మనదేశంలో అలాంటి ప్రయత్నం జరగకపోగా ప్రజలను మరింతగా అశాస్త్రీయ భావాలవైపు మరలేల పాలకులు మార్చేస్తున్నారని ఆయన అన్నారు.శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ




నిర్మాణం కోసం గత 30 ఏళ్లుగా జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని అది మరింతగా అభివృద్ధి చెందడానికి మీ అందరి సహకారం చాలా అవసరమని కోరారు.సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయులు సైన్సు కు సంబంధించిన అనేక అంశాలపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. గౌరవ అధ్యక్షులు గాంగే నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ జిల్లా కోశాధికారి జిలాన్ భాష జిల్లా సమత కన్వీనర్ డా.పి.ప్రసూన, యుటిఎఫ్ నాయకులు సురేష్,జెవివి నగర అధ్యక్షులు రామిరెడ్డి, నాయకులు ప్రసాద్,లక్ష్మీనారాయణ ప్రసాద్ రెడ్డి,రామకృష్ణ, తిరుపాలు ముత్యాలు పాల్గొన్నారు.

### డిజిటల్ అరెస్టు పేరున డబ్బు డిమాండ్ చేసిన

## సైబర్ నేరగాణ్ణి ధైర్యంగా ఎదుర్కొన్న రిటైర్డ్ ఉద్యోగి

- అనంత పోలీసుల సహాయంతో రూ. 30 లక్షలు సేఫ్ ...
- సదరు రిటైర్డ్ ఉద్యోగిని అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ సన్మానించిన సి.ఐ లు
- డిజిటల్ అరెస్టు మోసాలపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులతో అవగాహన పెంచుకున్న రిటైర్డ్ ఉద్యోగి
- సైబర్ నేరగాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం, సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నీవు క్రిమినల్ కేసులో ఇరుక్కున్నావు. నిన్ను తప్పించాలంటే రూ. 30 లక్షలు డబ్బు ఇవ్వాలంటూ సైబర్ నేరగాడు అనంతపురానికి చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగి అయిన నారాయణరెడ్డిని రెండ్రోజులు నుండీ ఫోన్ లో సతాయించసాగారు. ఈ బెదిరింపులకు తలొగ్గలేదు. డిజిటల్ అరెస్టుకు సంబంధించి అనంతపురం సైబర్ పోలీస్ ప్రజల్ని చైతన్యం చేస్తూ సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్టర్లు గుర్తుకొచ్చాయి. డిజిటల్ అరెస్టు పేరున సైబర్ నేరగాళ్లు పాల్పడే సైబర్ మోసం తరహాలోనే తనకు తాజాగా ఓ సైబర్ నేరగాడి నుండీ అనుభవం ఎదురయ్యింది. ఇదంతా డబ్బు కాజేయడానికి సైబర్ నేరగాడే తనను బెదిరిస్తున్నట్లు గుర్తించాడు. డిజిటల్ అరెస్టుపై అవగాహన కల్గిన నారాయణరెడ్డి ఆలస్యం చేయకుండా అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ కనుసన్నల్లో నడిచే సైబర్ పోలీస్ విభాగాన్ని సంప్రదించాడు. సైబర్ పోలీసులు నారాయణరెడ్డి వాయిస్ పూర్తిగా విన్నారు. ఆలస్యం చేయకుండా నారాయణరెడ్డిని స్థానిక టూటౌన్ సి.ఐ శ్రీకాంత్ వద్దకు తీసికెళ్లారు. అవతలి నుండీ రూ. 30 లక్షల కోసం తరుచూ ఫోన్ చేస్తున్న సైబర్ నేరగాడితో సి.ఐ మాట్లాడారు. నీవు సైబర్ నేరగాడివని, ప్రజల్ని ఇలా సైబర్ ఫ్రాడ్స్ కు గురి చేస్తే చట్టపరంగా కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని సి.ఐ మాట్లాడటంతో అవతల సైబర్ నేరగాడు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. దీన్నిబట్టి



అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే సైబర్ నేరాలపై అవగాహన కల్గి ఉండటం డిజిటల్ అరెస్టు పేరున డబ్బు డిమాండ్ చేసే వారిని పోలీసులను సంప్రదించి ధైర్యంగా ఎదుర్కోవడం వల్ల సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా సేఫ్ గా ఉండొచ్చు. ఇదే పనే నారాయణరెడ్డి చేశాడు. పోలీసుల ద్వారా ధైర్యంగా ఎదుర్కొన్నాడు. రూ. 30 లక్షలు సేఫ్ అయ్యాయి. నారాయణరెడ్డిని అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు. అంతేకాకుండా... టూటౌన్ సి.ఐ శ్రీకాంత్, సైబర్ సెల్ సి.ఐ షేక్ జాకీర్ లు అభినందిస్తూ స్థానిక టూటౌన్ పోలీసు స్టేషన్లో సన్మానం చేశారు.

## ఆసుపత్రిలో కలకలం రేపిన మూట..

### ఆసుపత్రికి చెందిన దుప్పట్లు కావడంతో ఊపిరి పీల్చుకున్నారు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. ఎందుకు నిదర్శనం ఈ సంఘటన. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే ఆయా వార్డులలో శు క్రవారం రోజు మార్పు చేసిన దుప్పట్లను తీసుకెళ్లే సదరు కాంట్రాక్టర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వెనుక భాగంలో ఉన్న గేటు వద్ద తన నిర్లక్ష్యంతో మూటను జారి విడిచి వెళ్లిపోయాడు. అయితే ఆ మూట కొద్దిసేపు కలకలం రేపింది. ఏదైనా దుర్ఘటన చోటు చేసుకుందా అనే అనుమానం కలిగింది. అక్కడ ఉన్నవారు ఆ మూటను తెరిచేందుకు కూడా సాహసం చేయలేదు. ఒకటి రెండు గంటల పాటు తర్జనభర్జన పడ్డారు. అనంతరం శానిటేషన్ సిబ్బంది అక్కడికి చేరుకొని దానిని తీక్షణగా పరిశీలించారు. అనంతరం అందులో కేవలం దుప్పట్లు ఉన్నాయని తెలుసుకున్నారు. ఆ మూటను కనీసం అక్కడి సిబ్బంది కానీ ఉద్యోగులు కానీ పరిశీలించాలన్న ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ఎవరికి వారు వెళ్ళిపోయారు. శానిటేషన్ సిబ్బంది ధైర్యం చేసి మూటను తెరిచి చూడగా అందులో కేవలం దుప్పట్లు ఉన్నట్లు కనుగొన్నారు. ఆ మూట కోసం కనీసం సంబంధిత ఆటో వారు రాలేదు. ఇంతటి నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న వారిపై చర్యలు తీసుకునేందుకు ఆసుపత్రి వర్గాలు



సాహసం కూడా చేయవు. ఇదే మూట బయట పడిపోయి ఉంటే పరిస్థితి ఎలా ఉండేది. దీనితో పాటు ఇలా నిర్లక్ష్యంగా ఎన్ని మూటలు మాయమవుతున్నాయో అధికారులకు అర్థం కావడం లేదు. అధికారులు తమ కార్యాలయాన్ని వదిలి రావడం లేక ఇలాంటి దుర్భరమైన పరిస్థితులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కార్యాలయాన్ని వదిలి ఇలా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.



## ఇండస్ట్రియల్ పార్క్ జోనల్ మేనేజర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

అనంతపురము మేజర్ న్యూస్: నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఇండస్ట్రియల్ పార్క్ లో ఎపిఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ జోనల్ మేనేజర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. శుక్రవారం జోనల్ మేనేజర్ కార్యాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇండస్ట్రియల్ పార్క్ మరింత పొడగింపునకు ఏమైనా అవకాశం ఉందా అంటూ అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకోసం గ్రౌండ్ వాటర్ అందుబాటులో ఉన్న 100 ఎకరాల భూమిని గుర్తించాలని తహసిల్దార్ కు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మోహన్ కుమార్, ఏపీఐఐసి మేనేజర్ సాగర్, ఏపీఐఐసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్:- నియోజకవర్గంలో ప్రముఖ దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లేపాక్షి ఆలయం, చిలమత్తూరు మండలం సోమగట్ట,కనుమ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, పట్టణంలోని పేట వెంకటరమణ స్వామి,బాలాజీ నగర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం,తదితర ప్రాంతాలలో వేదమంత్రాలతో మూలవిరాట్ వారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహావిష్ణువు వారిని ఉత్తరం ద్వారా వేలాది మంది భక్తులు దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. వైకుంఠ ఏకాదశిని ఎంతో పవిత్రంగా భావించే ప్రజల ఎంతో భక్తి శ్రద్ధలతో తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు సుబ్బరంగయ్య స్వామి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి స్వామి వారికీ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా దిద్దికయ్యల ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఆకు పూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలంలో పురాతన దేవాలయాలలోను తరిమెల,కల్లుమడి గ్రామాలలోని చెన్నకేశవ స్వామి దేవాలయాలలో భక్తాదులు ప్రత్యేక పూజలు చేపట్టారు.వేకువ జాము నుండి పురోహితులు అభిషేకాలు, అర్చనలు, హారతులను నిర్వ హించి,ఉత్తర ద్వారాన్ని తెరిచి స్వామివారి దర్శనం కల్పించారు.

# జిల్లా విద్యాశాఖ అధికారికి ఎస్‌టియు సన్మానం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎన్నో సంవత్సరాల నుండి ఆగిపోయిన నగరపాలక, పురపాలక పదోన్నతులను రాష్ట్రో ఉపాధ్యాయ సంఘం అనేక పోరాటాల ఫలితంగా అనంతపురం నగరపాలక ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, ఉర్దూ, పి ఎస్ హెచ్ ఎం, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుంతకల్, రాయదుర్గం, తాడిపత్రి, ధర్మవరం, కదిరి, హిందూపురం తదితర పురపాలక పాఠశాలలో ఉన్నటువంటి స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్ పోస్టులను అర్హత కలిగిన ఉపాధ్యాయుల చేత పదోన్నతులు కౌన్సిలింగ్ గతంలో జరిగిన గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ సబ్జెక్ట్స్, నేడు జరిగిన స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రక్రియలో ఎస్ టి యు జిల్లా శాఖ మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రాతినిధ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్య లను పరిష్కరించి అనుకున్న సమయానికి కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేసినందుకు పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల చేత జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు కి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ .రమణారెడ్డి ఎస్



.రామాంజనేయులు రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ బి .ఫణి భూషణ్ ఎస్ టి యు సీనియర్ నాయకులు అజయ్ కుమార్ అనురాధ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి .రాజశేఖర్ జిల్లా కార్యదర్శి జీ .మల్లికార్జున, ఏ నాగభూషణ ఎస్ టి యు నగర, మున్సిపల్ నాయకులు మల్లికార్జున, రామానుజన్ గంగాధర్, రామాంజనేయులు నాయక్, లక్ష్మీదేవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ మైనారిటీ వింగ్ ఇన్సాఫ్ నగర సమితి ఆధ్వర్యంలో భారత దేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేఖ్ జయంతిని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొని ఫాతిమా షేఖ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫాతిమా షేక్ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే సమకాలికులురాలు..అసమాన వ్యవస్థలో మార్పు కొరకు అత్యంత తెగువ కలిగిన కార్యకర్తగా సావిత్రిబాయి పూలేతో కలిసి ఉద్యమించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జాఫర్,జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు, నగర కార్యదర్శి



శ్రీ రాములు,ఎఐటియుసి రాజా రెడ్డి , సిటీ జాయింట్ సెక్రటరీ అల్లి పిరా , ఎఐటియుసి రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, ఇన్సాఫ్ అధ్యక్షులు చాంద్ బాషా, ఇన్సాఫ్ నగర ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్, ఏఐవైఎఫ్ నాయకులు ,నగర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తరహళ్లి నరసింహాస్వామి దేవస్థానంలో
# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలో ప్రసిద్ధి చెందిన భక్తరహళ్లి నరసింహాస్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. తొలుత గా ఆలయ కమిటీ అధికారులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన ఆలయ అర్చకులతో స్వామి వారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆయనకు అందచేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధికారులు, తెదేపా నాయకులు,



కార్యకర్తలు,, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా వడిసలమ్మా అమ్మవారికి ప్రత్యేక పూజలు

మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణంలోని అమరాపురం బస్టాండ్ వద్ద వెలసిన శ్రీ వడిశీలమ్మ అమ్మవారి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం రాత్రి అమ్మవారు ప్రత్యేక అలంకరణ తో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రాకారోత్సవం మరియు మహా మంగళహారతి కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. అనంతరం అక్కడకు వచ్చిన భక్తులకు వారు తీర్థ ప్రసాదాలను అందచేశారు.

## ఊరు అభివృద్ధి కోసం అక్రమ కట్టడాలు కూలుస్తాం

### - మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: ఊరి అభివృద్ధి కోసం అక్రమ కట్టడాలు కూలుస్తామంటూ మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ హెచ్చరించారు. ఈ సందర్భంగాతన నివాసంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ యాడికి మండల లోని దేవస్థానానికి చెందిన కుంటలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని వాటిని తక్షణమే నిలిపివేయాలని అన్నారు.ఒకవేళ కట్టడాలు కొనసాగిస్తే తక్షణమే కూల్చివేస్తానని తెలిపారు.అక్రమకట్టడాల్లో మా వాళ్ళు ఉన్న వదిలేది లేదన్నారు. అనంతపురం జిల్లాలో యాడికి మండల ప్రాంతం అభివృద్ధి చెందాల్సిన ప్రాంతమని అన్నారు.

